1. Identify the incorrect pair.

| | | | |
|---|---|---|---|
| (1) | Madhava Varma III | - | *Trikuta Malayadipa* |
| (2) | Indra Varma II | - | *Vishnukundin Vakataka Vamsadwayalankara* |
| (3) | Madhava Varma II | - | *Janasraya* |
| (4) | Vikramendra Varma I | - | *Mahakavi* |

సరికాని జతను గుర్తించుము.

| | | | |
|---|---|---|---|
| (1) | మాధవ వర్మ III | - | త్రికూట మలయాధిప |
| (2) | ఇంద్ర వర్మ II | - | విష్ణుకుండిన వాకాటక వంశద్వయాలంకార |
| (3) | మాధవ వర్మ II | - | జనాశ్రయ |
| (4) | విక్రమేంద్ర వర్మ I | - | మహాకవి |

2. Who among the following was the first British Citizen to join Nizam Military ?

(1) William Karri (2) William Palmer (3) Henry Russel (4) George Lamb

క్రింది వారిలో నిజాం సైన్యంలో చేరిన మొదటి బ్రిటిష పౌరుడు ఎవరు ?

(1) విలియం కర్రి (2) విలియం పామర్ (3) హెన్రీ రస్సెల్ (4) జార్జ్ లాంబ్

3. Which religious sect did the Golconda rulers followed ?

(1) Ahmediya (2) Chisti (3) Shia (4) Sunni

గోల్కొండ రాజులు ఏ మత వర్గాన్ని అనుసరించారు ?

(1) అహ్మదీయ (2) ఛిష్టి (3) షియ (4) సున్నీ

4. Arrange the following poets of the Qutub Shahi period in chronological order.

A. Kshetrayya B. Sarangu Tammayya

C. Kancharla Gopanna D. Ponneganti Telaganarya

Choose the correct answer :

(1) B, D, C, A (2) D, B, A, C (3) A, B, D, C (4) D, C, A, B

క్రింద పేర్కొన్న కుతుబ్ షాహీల కాలం నాటి కవులను కాలక్రమానుసారంగా అమర్చుము.

A. క్షేత్రయ్య B. సారంగు తమ్మయ్య

C. కంచర్ల గోపన్న D. పొన్నెగంటి తెలగనార్యుడు

సరైన సమాధానమును ఎంచుకొనుము :

(1) B, D, C, A (2) D, B, A, C (3) A, B, D, C (4) D, C, A, B

5. Who among the following was the first President of Arya Samaj in Hyderabad ?

(1) Bala Krishna Sharma (2) Nityanand Brahmachary

(3) Sahajanand (4) Kamta Persad

క్రింది వారిలో హైదరాబాదులోని ఆర్య సమాజ్ మొదటి అధ్యక్షుడెవరు ?

(1) బాలకృష్ణ శర్మ (2) నిత్యానంద్ బ్రహ్మచారి

(3) సహజానంద్ (4) కామ్తా పెర్సాద్



www.sakshieducation.com
2852387792
Scanned with OKEN Scanner

6. Who among the following was considered as the first Urdu poetess of India during Asaf Jahis time ?

(1) Bilqis Zafirul Hasan (2) Wajida Tabassum
(3) Mahalakha Bai Chanda (4) Anjum Rehbar

క్రింది వారిలో ఆసఫ్ జాహీల కాలంలో భారతదేశపు మొదటి ఉర్దూ కవయిత్రిగా పరిగణించబడినవారెవరు ?

(1) బిల్‌కిస్ జఫీరుల్ హసన్ (2) వాజీదా తబస్సుమ్
(3) మహాలఖాబాయి చందా (4) అంజుమ్ రేబర్

7. Consider the following statements with regard to Warangal Fort.

A. Ganapatideva built the rock-fort at Warangal.
B. Rudrammadevi built mud fort.
C. Inside the fort, four hamsa toranas were constructed with black basalt.
D. Each torana (gateway) contains double pillars and lion brackets.

Which of the above statements are correct ?

(1) C and D only (2) B, C and D only
(3) A and B only (4) A, B and D only

వరంగల్ కోటకు సంబంధించి క్రింది ప్రకటనలను పరిగణించండి.

A. గణపతి దేవుడు వరంగల్‌లో రాతి-కోటను నిర్మించెను.
B. రుద్రమ్మదేవి మట్టి కోటను నిర్మించెను.
C. కోట లోపల నాలుగు హంస తోరణాలను నలుపు అగ్గిరాయి (బసాల్ట్) తో నిర్మించారు.
D. ప్రతి తోరణంలో రెండు స్తంభాలు మరియు సింహపు కండలీకరణాలు (బ్రాకెట్లు) కలవు.

పైన పేర్కొన్న ప్రకటనలలో ఏవి సరైనవి ?

(1) C మరియు D మాత్రమే (2) B, C మరియు D మాత్రమే
(3) A మరియు B మాత్రమే (4) A, B మరియు D మాత్రమే

8. Consider the following statements :

A. Runzas are mendicants and take donations from Vishwabrahmins.
B. Sadhanasurulu take donations only from Padmashalis.

Which of the above statements is/are correct ?

(1) Both A and B (2) Neither A nor B (3) A only (4) B only

క్రింది ప్రకటనలను పరిగణించండి.

A. రుంజాలు దేశదిమ్మరులు. వాళ్ళు విశ్వబ్రాహ్మణుల నుండి విరాళాలు స్వీకరిస్తారు.
B. సాధనసూరులు కేవలం పద్మాశాలీల నుండి విరాళాలు స్వీకరిస్తారు.

పైన పేర్కొన్న ప్రకటనలలో ఏది/ఏవి సరైనది/వి ?

(1) A మరియు B రెండూ (2) A, B రెండూ కావు (3) A మాత్రమే (4) B మాత్రమే



www.sakshieducation.com
Scanned with OKEN Scanner

9. Consider the following statements :
A. The symbol of Telangana Talli was introduced in the second phase of Telangana Movement.
B. Telangana Talli concept was first introduced by Dasaradhi Rangacharyulu.
C. In 2001, Telangana Talli was declared as a state symbol.
D. The sentiments of Telugu Talli were propagated in the First World Telugu Conference.
Choose the correct statements :
(1) A and D (2) A, B and D (3) A and B (4) B and C
ఈ క్రింది ప్రకటనలను పరిగణించుము.
A. తెలంగాణ తల్లి ప్రతీక తెలంగాణ ఉద్యమ మలిదశ కాలంలో ఆవిష్కరించబడింది.
B. తెలంగాణ తల్లి భావాన్ని మొట్ట మొదట దాశరధి రంగాచార్యులు ప్రతిపాదించెను.
C. 2001 సంవత్సరంలో తెలంగాణ తల్లి రాష్ట్ర చిహ్నంగా ప్రకటించబడింది.
D. తెలుగు తల్లిని గూర్చిన మనోభావములు మొదటి ప్రపంచ తెలుగు సమావేశములో వ్యాప్తి చేసిరి.
సరైన ప్రకటనలను ఎంచుకొనుము.
(1) A మరియు D (2) A, B మరియు D (3) A మరియు B (4) B మరియు C

10. Consider the following statements with regard to the First General Elections.
A. In the first general elections held in 1952, the 'Progressive Democratic Front' won 42 seats.
B. The Congress Party formed the government with 15 Cabinet Ministers and 9 Deputy Ministers.
Which of the above statements is/are correct ?
(1) Both A and B (2) Neither A nor B
(3) A only (4) B only
మొదటి సాధారణ ఎన్నికలకు సంబంధించి క్రింది ప్రతిపాదనలను పరిగణించుము.
A. 1952 నాటి మొదటి సాధారణ ఎన్నికలలో 'ప్రొగ్రెసివ్ డెమోక్రటిక్ ఫ్రంట్' 42 సీట్లను గెలుచుకుంది.
B. 15 మంది కాబినెట్ మంత్రులు మరియు 9 మంది సహాయ మంత్రులతో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమును ఏర్పాటు చేసింది.
పైన పేర్కొన్న ప్రకటనలలో ఏది/ఏవి సరైనది/వి ?
(1) A మరియు B రెండూ (2) A మరియు B రెండూ కావు
(3) A మాత్రమే (4) B మాత్రమే

11. Arrange the following in chronological order :
A. Nadimpalli Sundaramma started 'Andhra Sodari Samajam'.
B. 'Bharata Mahila Samajam' was started by Sita Bai.
C. The First Andhra Mahila Sabha conference was held at Jogipet.
D. Andhra Yuvati Mandali was started at Hyderabad.
Choose the correct answer :
(1) C, B, D, A (2) A, C, B, D (3) B, A, C, D (4) A, B, D, C
క్రింది వాటిని కాలక్రమానుసారంగా అమర్చుము :
A. 'ఆంధ్ర సోదరి సమాజా'న్ని నడింపల్లి సుందరమ్మ ప్రారంభించింది.
B. 'భారత మహిళా సమాజా'న్ని సీతాబాయి ప్రారంభించింది.
C. మొదటి ఆంధ్ర మహిళా సభ సమావేశాన్ని జోగిపేటలో నిర్వహించారు.
D. ఆంధ్ర యువతి మండలిని హైదరాబాదులో ప్రారంభించారు.
సరైన సమాధానమును ఎంచుకొనుము :
(1) C, B, D, A (2) A, C, B, D (3) B, A, C, D (4) A, B, D, C


www.sakshieducation.com
Scanned with OKEN Scanner

12. Which of the following was the first political party to demand separate Telangana State ?

(1) Swatantra Party (2) Democratic Party

(3) Republican Party (4) Communist Party of India

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రమును కోరిన (డిమాండ్) మొట్టమొదటి రాజకీయ పార్టీ ఏది ?

(1) స్వతంత్ర పార్టీ (2) డెమోక్రటిక్ పార్టీ

(3) రిపబ్లికన్ పార్టీ (4) కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా

13. Match the following leaders with the organisation they were associated with :

| | Leader | | Organization |
|---|---|---|---|
| A. | K. Srinivasa Rao | I. | Telangana Liberation Students Organisation |
| B. | Prof. K. Jaya Shankar | II. | Telangana Development Forum |
| C. | K. Manohar Reddy | III. | Telangana Aikya Vedika |
| D. | Madhu K. Reddy | IV. | Telangana Engineers Society |

Choose the correct answer :

(1) A-IV, B-I, C-III, D-II (2) A-II, B-IV, C-I, D-III

(3) A-I, B-III, C-II, D-IV (4) A-IV, B-III, C-I, D-II

క్రింది నాయకులను వారికి సంబంధం ఉన్న సంస్థలతో జతపరుచుము.

| | నాయకుడు | | సంస్థ |
|---|---|---|---|
| A. | కె. శ్రీనివాస రావు | I. | తెలంగాణ లిబరేషన్ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ |
| B. | ప్రో. కె. జయశంకర్ | II. | తెలంగాణ డెవలెప్‌మెంట్ ఫోరం |
| C. | కె. మనోహర్ రెడ్డి | III. | తెలంగాణ ఐక్య వేదిక |
| D. | మధు కె. రెడ్డి | IV. | తెలంగాణ ఇంజనీర్స్ సొసైటి |

సరైన సమాధానమును ఎంచుకొనుము :

(1) A-IV, B-I, C-III, D-II (2) A-II, B-IV, C-I, D-III

(3) A-I, B-III, C-II, D-IV (4) A-IV, B-III, C-I, D-II

14. Consider the following statements :

A. It is said that a *taziah* was originally set-up in the place where Charminar now stands.

B. The architects of Charminar followed the lay-out of the old Greek towns and the military camps of the Romans also.

Which of the above statements is/are correct ?

(1) Both A and B (2) Neither A nor B (3) A only (4) B only

క్రింది ప్రకటనలను పరిగణించండి.

A. ప్రస్తుతం చార్మినార్ వున్న స్థలంలో తొలుత ఒక తాజియా ఉన్నట్లు చెబుతారు.

B. చార్మినార్ యొక్క వాస్తుశిల్పులు ప్రాచీన గ్రీకు పట్టణాలు మరియు రోమనుల సైనిక స్థావరాల యొక్క ప్రణాళిక (లేఅవుట్) కూడా అనుసరించారు.

పై ప్రకటనలలో ఏది/ఏవి సరైనది/వి ?

(1) A మరియు B రెండూ (2) A, B రెండూ కావు (3) A మాత్రమే (4) B మాత్రమే



www.sakshieducation.com

Scanned with OKEN Scanner

15. Consider the following statements with regard to Ramji Gond.

A. In the mid 18th century, the Gond tribals led by Ramji Gond revolted against British in Asifabad area.

B. He made Nirmal as the capital and ruled it independently.

C. Thousand Gonds including Ramji Gond were hanged by the British, from a banyan tree which is known as "Veyyi Urula Marri" near Nirmal.

D. Ramji Gond's memorial is now located in Nirmal fort.

Which of the above statements are correct ?

(1) B, C and D (2) A, C and D (3) A and B (4) A, B and C

రాంజీ గోండుకి సంబంధించి క్రింది ప్రకటనలను పరిగణించండి.

A. 18వ శతాబ్దం అర్ధ భాగంలో రాంజీ గోండు నాయకత్వంలో గోండు తెగవారు ఆసిఫబాదు ప్రాంతంలో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేసారు.

B. ఆయన నిర్మల్‌ని రాజధానిగా చేసి, దానిని స్వతంత్రంగా పాలించాడు.

C. రాంజీ గోండుతో సహా వేయ్యి మంది గోండ్లును, నిర్మల్ దగ్గర బ్రిటిష్‌వారు ఉరి తీసిన మర్రి చెట్టును "వేయ్యి ఉరుల మర్రిగా" పిలుస్తారు.

D. రాంజీ గోండ్ స్మారకం నిర్మల్ కోటలో ఉన్నది.

పైన పేర్కొన్న ప్రకటనలలో ఏవి సరైనవి ?

(1) B, C మరియు D (2) A, C మరియు D (3) A మరియు B (4) A, B మరియు C

16. Which ruler of Vemulavada Chalukyas was mentioned as having conquered the impregnable Chitrakuta fort and won the appreciation of Dantidurga ?

(1) Yuddhamalla II (2) Arikesari II

(3) Vinayaditya Yuddhamalla (4) Arikesari I

వేములవాడ చాళుక్యులకు చెందిన ఏ పాలకుడు దుర్భేద్యమైన చిత్రకూట కోటను జయించి దంతిదుర్గుని మెప్పు పొందాడని ప్రస్తావించారు ?

(1) యుద్ధమల్ల II (2) అరికేసరి II

(3) వినయాదిత్య యుద్ధమల్లుడు (4) అరికేసరి I

17. Match the following :

| Texts | | Authors | |
|---|---|---|---|
| A. | *Katantra* | I. | Gunadhya |
| B. | *Brihatkatha* | II. | Hala |
| C. | *Gatha Sattasai* | III. | Nagarjuna |
| D. | *Suhrullekha* | IV. | Sarvavarman |

Choose the correct answer :

(1) A-III, B-I, C-IV, D-II (2) A-IV, B-I, C-II, D-III

(3) A-I, B-II, C-III, D-IV (4) A-II, B-III, C-IV, D-I

క్రింది వాటిని జతపరుచుము :

| గ్రంథాలు | | రచయితలు | |
|---|---|---|---|
| A. | *కాతంత్ర* | I. | గుణాఢ్యుడు |
| B. | *బృహత్కథ* | II. | హాలుడు |
| C. | *గాథా సత్తసాయి* | III. | నాగార్జునుడు |
| D. | *సుహృల్లేఖ* | IV. | శర్వవర్మన్ |

సరైన సమాధానమును ఎంచుకొనుము :

(1) A-III, B-I, C-IV, D-II (2) A-IV, B-I, C-II, D-III

(3) A-I, B-II, C-III, D-IV (4) A-II, B-III, C-IV, D-I



www.sakshieducation.com
Scanned with OKEN Scanner

18. When did the President of India approved the Telangana Bill ?
(1) 1st March 2014
(2) 2nd June 2014
(3) 9th February 2014
(4) 20th February 2014

తెలంగాణ బిల్లును రాష్ట్రపతి ఎప్పుడు ఆమోదించెను ?
(1) మార్చి 1, 2014
(2) జూన్ 2, 2014
(3) ఫిబ్రవరి 9, 2014
(4) ఫిబ్రవరి 20, 2014

19. Which of the following motif was **NOT** depicted in the Kakatiyan architecture ?
(1) Kirti mukhas
(2) Varahalanchana (Boar motif)
(3) Raya-gajakesari motif
(4) Daya-gajakesari motif

ఈ క్రింది వాటిలో ఏ చిహ్నము కాకతీయుల వాస్తుశిల్ప కళలపైన చిత్రీకరించబడలేదు ?
(1) కీర్తి ముఖములు
(2) వరాహలాంఛనము (వరాహ చిహ్నం)
(3) రాయ–గజకేసరి చిహ్నం
(4) దయ–గజకేసరి చిహ్నం

20. Consider the following statements :
A. Tawaif's were women who entertained the rich men with music and dance.
B. Asaf Jahis built "Daftar-e-Nishan Kanchen Kacheris" for witnessing the dances of Tawaifs.

Which of the above statements is/are correct ?
(1) Both A and B (2) Neither A nor B (3) A only (4) B only

క్రింది ప్రకటనలను పరిగణించండి.
A. సంగీతం మరియు నృత్యంలతో సంపన్న పురుషులను రంజింప చేసే స్త్రీలు తవాయిఫ్‌లు.
B. తవాయిఫ్‌ల నృత్యాలను చూసేందుకు ఆసఫ్ జాహీలు 'దఫ్తర్–ఇ–నిషాన్ కంచెన్ కచేరీ' లను నిర్మించిరి.

పైన పేర్కొన్న ప్రకటనలలో ఏది/ఏవి సరైనది/వి ?
(1) A మరియు B రెండూ (2) A, B రెండూ కావు (3) A మాత్రమే (4) B మాత్రమే

21. The Upparapalli inscription which refers to the worship of Eruvaka belongs to the reign of which Kakatiyan ruler ?
(1) Rudrammadevi
(2) Prataparudra - II
(3) Rudra deva
(4) Ganapati deva

ఏరువాకను పూజించినట్లు పేర్కొన్న ఉప్పరపల్లి శాసనం ఏ కాకతీయ రాజు కాలానికి చెందినది ?
(1) రుద్రమ్మదేవి
(2) ప్రతాపరుద్రుడు - II
(3) రుద్రదేవుడు
(4) గణపతి దేవుడు

22. Consider the following statements :
A. Suravaram Pratapa Reddy wrote a book called '*Telangana-Andhrula Kartavyam*'.
B. It was written for the purpose of maintaining libraries and to motivate the activists of the Library Movement.

Which of the above statements is/are correct ?
(1) Both A and B (2) Neither A nor B (3) A only (4) B only

క్రింది ప్రకటనలను పరిగణించండి.
A. సురవరం ప్రతాపరెడ్డి "తెలంగాణ–ఆంధ్రుల కర్తవ్యం" అనే గ్రంథాన్ని రచించాడు.
B. దీనిని గ్రంథాలయాల నిర్వహణ కొరకు మరియు గ్రంథాలయ ఉద్యమ కార్యకర్తలను ప్రోత్సాహించడానికి రచించాడు.

పై ప్రకటనలలో సరియైనది/వి ఏది/ఏవి ?
(1) A మరియు B రెండూ (2) A, B రెండూ కావు (3) A మాత్రమే (4) B మాత్రమే

www.sakshieducation.com



Scanned with OKEN Scanner

23. Monsieur Jasper who designed the Osmania University Arts College building was an architect from which country ?
(1) Egypt (2) Germany (3) Spain (4) Belgium
ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల భవనం రూపకల్పన చేసిన మోన్సియర్ జాస్పర్ ఏ దేశానికి చెందిన వాస్తుశిల్పి ?
(1) ఈజిప్ట్ (2) జర్మనీ (3) స్పెయిన్ (4) బెల్జియం

24. Consider the following statements :
A. The Vishnukundin family diety was Sriparvata Swamy.
B. A Kalamukha centre flourished at Chinnamarur.
Choose the correct statement :
(1) Both A and B (2) Neither A nor B (3) A only (4) B only
క్రింది ప్రకటనలను పరిగణించుము.
A. శ్రీపర్వత స్వామి విష్ణుకుండినుల కులదైవం.
B. చిన్నమరూర్‌లో కాలాముఖ కేంద్రం వర్ధిల్లింది.
సరైన ప్రకటనను ఎంచుకొనుము :
(1) A మరియు B రెండూ (2) A, B రెండూ కావు (3) A మాత్రమే (4) B మాత్రమే

25. Who among the following built the Ujjain Mahankali Temple in Secunderabad ?
(1) Koravi Durgaiah (2) Suriti Appaiah (3) Kase Anjaiah (4) Ale Rajaiah
క్రింది వారిలో సికింద్రాబాదులో ఉజ్జైని మహంకాళి దేవాలయాన్ని నిర్మించిందెవరు ?
(1) కొరవి దుర్గయ్య (2) సురిటి అప్పయ్య (3) కాసె అంజయ్య (4) ఆలె రాజయ్య

26. Consider the following statements.
A. Mudigonda Chalukyas ruled over the eastern part of Koraviseema.
B. The eastern part of Koraviseema was called as Machilipatnam.
C. Ranamardha was the founder of the Mudigonda Chalukyas.
D. Kusumayudha, son of Ranamardha was the contemporary of Ammaraja I of the Eastern Chalukyan family.
Which of the above statements are correct ?
(1) A, C and D (2) B, C and D (3) A and B (4) A and C
క్రింది ప్రకటనలను పరిగణించుము.
A. ముదిగొండ చాళుక్యులు కొరవిసీమలోని తూర్పు భాగాన్ని పాలించారు.
B. కొరవిసీమ తూర్పు ప్రాంతాన్ని మచిలీపట్నం అని పిలిచేవారు.
C. ముదిగొండ చాళుక్యులను రణమర్దుడు స్థాపించాడు.
D. రణమర్దుడి కుమారుడు కుసుమాయుధ్ధుడు, తూర్పు చాళుక్యులకు చెందిన I వ అమ్మరాజుకు సమకాలికుడు.
పైన పేర్కొన్న ప్రకటనలలో ఏవి సరైనవి ?
(1) A, C మరియు D (2) B, C మరియు D (3) A మరియు B (4) A మరియు C


www.sakshieducation.com
Scanned with OKEN Scanner

27. Arrange the following in a chronological order.
A. Formation of Osmania Graduates Association.
B. First meeting of Andhra Jana Kendra Sangham.
C. First meeting of Andhra Maha Sabha.
D. Establishment of Mulki League.
Choose the correct answer :
(1) C, B, A, D (2) A, C, D, B (3) A, B, C, D (4) B, D, C, A

ఈ క్రింది వాటిని కాలక్రమానుసారంగా అమర్చుము :
A. ఉస్మానియా గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ ఏర్పాటు.
B. ఆంధ్ర జన కేంద్ర సంఘము మొదటి సమావేశము
C. ఆంధ్ర మహాసభ మొదటి సమావేశము
D. ముల్కీ లీగ్ ఏర్పాటు
సరైన జవాబును ఎంచుకొనుము.
(1) C, B, A, D (2) A, C, D, B (3) A, B, C, D (4) B, D, C, A

28. Consider the following statements with regard to Satavahanas.
A. Satavahanas strictly observed caste rules.
B. The joint family system was a normal feature of society.
Choose the correct statement :
(1) Both A and B (2) Neither A nor B (3) A only (4) B only

శాతవాహనులకు సంబంధించి క్రింది ప్రకటనలను పరిగణించండి.
A. శాతవాహనులు కుల నియమాలను కఠినంగా పాటించారు.
B. సమాజంలో ఉమ్మడి కుటుంబ వ్యవస్థ ఒక సాధారణ లక్షణం.
సరైన ప్రకటనను ఎంచుకొనుము :
(1) A మరియు B రెండూ (2) A, B రెండూ కావు (3) A మాత్రమే (4) B మాత్రమే

29. Which of the following was originally called "Jilu Khana" ?
(1) Mecca Masjid (2) Charkaman (3) Charminar (4) Daru'sh-Shifa

ఈ క్రింది వాటిలో దేనిని మొదట్లో "జిలు ఖానా" అని పిలిచేవారు ?
(1) మక్కా మసీదు (2) చార్‌కమాన్ (3) చార్మినార్ (4) దారుష్-షిఫా

30. In which language, Pampa wrote *Vikramarjuna Vijayam* ?
(1) Marathi (2) Kannada (3) Sanskrit (4) Telugu

"విక్రమార్జున విజయం" అనే గ్రంథాన్ని పంప ఏ భాషలో రచించాడు ?
(1) మరాఠీ (2) కన్నడ (3) సంస్కృతం (4) తెలుగు

31. Arrange the following Ikshvaku rulers in chronological order.
A. Madhariputra Virapurushadatta
B. Vasishtiputra Santamula
C. Ehuvala Santamula
D. Rudrapurushadatta
Choose the correct answer :
(1) C, D, A, B (2) D, C, B, A (3) A, B, C, D (4) B, A, C, D

క్రింది ఇక్ష్వాకు పాలకులను కాలక్రమానుసారంగా అమర్చుము.
A. మాఢరీపుత్ర వీరపురుషదత్త
B. వాసిష్ఠిపుత్ర శాంతమూల
C. ఎహువుల శాంతమూల
D. రుద్రపురుషదత్త
సరైన సమాధానమును ఎంచుకొనుము :
(1) C, D, A, B (2) D, C, B, A (3) A, B, C, D (4) B, A, C, D

www.sakshieducation.com



Scanned with OKEN Scanner

32. Consider the following statements :

A. Recherla Rudra was the first Velama ruler to have received the title of 'Nayaka' and Nayankara rights.

B. Prasaditya played a key role in suppressing the enemies of Prataparudra II, for which he obtained the title of "Kakatiya Rajya Sthapanacharya".

Which of the above statements is/are correct ?

(1) Both A and B (2) Neither A nor B (3) A only (4) B only

క్రింది ప్రకటనలను పరిగణించండి.

A. 'నాయక' బిరుదు మరియు నాయంకర హక్కులను పొందిన మొదటి వెలమ పాలకుడు రేచెర్ల రుద్రుడు.

B. రెండవ ప్రతాపరుద్రుని శత్రువులను అణచివేయడంలో ముఖ్య పాత్ర వహించినందుకు ప్రసాధిత్యుడు "కాకతీయ రాజ్య స్థాపనాచార్య" బిరుదును పొందాడు.

పై ప్రకటనలలో ఏది/ఏవి సరైనది/వి ?

(1) A మరియు B రెండూ (2) A, B రెండూ కావు (3) A మాత్రమే (4) B మాత్రమే

33. Identify the wrong pair.

(1) Sampoorna Telangana Sadhana Deeksha - Indira Park
(2) Sadak Bandh - Public Gardens
(3) Satyagraha Deeksha - Jantar Mantar
(4) Sakala Jana Bheri - Nizam College

సరికాని జతను గుర్తించండి.

(1) సంపూర్ణ తెలంగాణ సాధన దీక్ష - ఇందిరా పార్క్
(2) సడక్ బంద్ - పబ్లిక్ గార్డెన్స్
(3) సత్యాగ్రహ దీక్ష - జంతర్ మంతర్
(4) సకల జన భేరి - నిజాం కళాశాల

34. Match the following :

| | | | |
|---|---|---|---|
| A. | Yella Pragada Sitakumari | I. | *Shakuntala* |
| B. | Illandala Saraswathi Devi | II. | *Amarajivulu* |
| C. | Somaraju Indira Devi | III. | *Ujwala Nari* |
| D. | Pakala Yashoda Reddy | IV. | *Jatiratnalu* |

Choose the correct answer :

(1) A-III, B-IV, C-II, D-I (2) A-I, B-II, C-III, D-IV
(3) A-III, B-IV, C-I, D-II (4) A-IV, B-III, C-I, D-II

క్రింది వాటిని జతపరుచుము.

| | | | |
|---|---|---|---|
| A. | ఎల్లా ప్రగడ సీతాకుమారి | I. | శకుంతల |
| B. | ఇల్లందల సరస్వతీదేవి | II. | అమరజీవులు |
| C. | సోమరాజు ఇందిరాదేవి | III. | ఉజ్వల నారి |
| D. | పాకాల యశోదరెడ్డి | IV. | జాతిరత్నాలు |

సరైన సమాధానమును ఎంచుకొనుము :

(1) A-III, B-IV, C-II, D-I (2) A-I, B-II, C-III, D-IV
(3) A-III, B-IV, C-I, D-II (4) A-IV, B-III, C-I, D-II



www.sakshieducation.com
Scanned with OKEN Scanner

35. Consider the following statements.

A. Bhagya Reddy Varma started "Swastika Volunteer Corps" in the year 1912 to serve Dalits.

B. Arige Ramaswamy founded "Sunita Bala Samajam" and fought against child marriages.

C. In 1930, B.S. Venkat Rao started "Ambedkar Youth League" for the development of Dalit Youth.

D. Battula Shyamasundar worked for Dalit unity to get social and political freedom.

Which of the above statements are correct ?

(1) A, B and D (2) A, B, C and D (3) A and B (4) A, B and C

క్రింది ప్రకటనలను పరిగణించండి.

A. దళితులకు సేవ చేయడానికి 1912 లో భాగ్యరెడ్డి వర్మ "స్వస్తిక వాలంటీర్ కార్ప్స్" ని ప్రారంభించాడు.

B. అరిగె రామస్వామి "సునీత బాల సమాజం" స్థాపించి బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాడాడు.

C. దళిత యువత అభివృద్ధి కొరకు బి.ఎస్. వెంకటరావు 1930 లో "అంబేద్కర్ యూత్ లీగ్"ను ప్రారంభించాడు.

D. సామాజిక మరియు రాజకీయ స్వాతంత్రం కొరకు దళితుల ఐక్యతకు బత్తుల శ్యాంసుందర్ పనిచేసాడు.

పైన పేర్కొన్న ప్రకటనలలో ఏవి సరైనవి ?

(1) A, B మరియు D (2) A, B, C మరియు D (3) A మరియు B (4) A, B మరియు C

36. Match the following :

| | | | |
|---|---|---|---|
| A. | The Hyderabad Medical School | I. | 1908 |
| B. | The First Hyderabad Chloroform Commission | II. | 1889 |
| C. | Nizamia Observatory | III. | 1846 |
| D. | The Second Hyderabad Chloroform Commission | IV. | 1888 |

Choose the correct answer :

(1) A-I, B-II, C-III, D-IV (2) A-III, B-I, C-IV, D-II

(3) A-III, B-IV, C-I, D-II (4) A-IV, B-III, C-II, D-I

క్రింది వాటిని జతపరుచుము :

| | | | |
|---|---|---|---|
| A. | హైదరాబాద్ మెడికల్ స్కూల్ | I. | 1908 |
| B. | మొదటి హైదరాబాద్ క్లోరోఫార్మ్ కమీషన్ | II. | 1889 |
| C. | నిజామియా అబ్జర్వేటరీ | III. | 1846 |
| D. | రెండవ హైదరాబాద్ క్లోరోఫార్మ్ కమీషన్ | IV. | 1888 |

సరైన సమాధానమును ఎంచుకొనుము :

(1) A-I, B-II, C-III, D-IV (2) A-III, B-I, C-IV, D-II

(3) A-III, B-IV, C-I, D-II (4) A-IV, B-III, C-II, D-I

37. Identify the incorrect pair.

(1) Pattedar - Cultivator of the land (2) Asami Shikmis - Protected Tenants

(3) Pan Maqta - Tenure by contract (4) Mohtarfa - Tenure of Ryots

సరికాని జతను గుర్తించుము.

(1) పట్టెదార్ – భూమిని సాగుచేసేవారు (2) ఆసామి శిక్మీస్ – రక్షణ కల్పించబడిన కౌలుదారు

(3) పాన్ మక్తా – ఒప్పంద గడువు (4) మోతర్ఫా – కౌలుదార్ రైతు

www.sakshieducation.com



Scanned with OKEN Scanner

38. Arrange the following tanks/ projects constructed during the Asaf Jahi period in the chronological order according to their year of completion.

A. Osman Sagar Tank  B. Mir Alam Tank
C. Dindi project  D. Wyra project

Choose the correct answer :
(1) B, A, D, C (2) B, C, D, A (3) D, C, A, B (4) A, B, C, D

ఆసఫ్ జాహీల కాలంలో నిర్మించిన క్రింది చెరువులు/జలాశయాలను అవి పూర్తియైన సంవత్సరాన్ని బట్టి కాలక్రమానుసారంగా అమర్చండి.

A. ఉస్మాన్ సాగర్ చెరువు (ట్యాంకు)  B. మీర్ ఆలం చెరువు (ట్యాంకు)
C. దిండి జలాశయం  D. వైరా జలాశయం

సరైన సమాధానమును ఎంచుకొనుము :
(1) B, A, D, C (2) B, C, D, A (3) D, C, A, B (4) A, B, C, D

39. Identify the wrong pair.
(1) Andhra Saraswathi Library - Medak
(2) Adi Hindu Library - Hyderabad
(3) Andhra Bhasha Nilayam - Khammam
(4) Sanskruta Kalavardhini Library - Secunderabad

సరికాని జతను గుర్తించండి.
(1) ఆంధ్ర సరస్వతి గ్రంథాలయం - మెదక్
(2) ఆది హిందు గ్రంథాలయం - హైదరాబాదు
(3) ఆంధ్ర భాషా నిలయం - ఖమ్మం
(4) సంస్కృత కళావర్ధిని గ్రంథాలయం - సికింద్రాబాదు

40. On the coins of which Satavahana ruler, the image of bull associated with Siva was featured ?
(1) Siri Satakarni (2) Vasishtiputra Pulumavi
(3) Gautamiputra Satakarni (4) Hala

ఏ శాతవాహన చక్రవర్తి నాణాలు శివునితో సంబంధం ఉన్న వృషభ చిత్రాన్ని కలిగి ఉన్నాయి ?
(1) సిరి శాతకర్ణి (2) వాసిష్ఠిపుత్ర పులుమావి
(3) గౌతమీపుత్ర శాతకర్ణి (4) హాలుడు

41. Match the following Qutub Shahi buildings with the purpose for which they were built.

| Building | | Purpose | |
|---|---|---|---|
| A. | Jamadar Khana | I. | General hospital |
| B. | Karkhanas | II. | House for royal servants |
| C. | Lal Mahal | III. | Royal Record Office |
| D. | Daru'sh-Shifa | IV. | Royal Stores and Factories |
| | | V. | Royal Wardrobe |

Choose the correct answer :
(1) A-II, B-I, C-V, D-III (2) A-V, B-IV, C-II, D-I
(3) A-IV, B-III, C-I, D-II (4) A-V, B-III, C-IV, D-I

క్రింది కుతుబ్ షాహి భవనములను అవి నిర్మించిన ప్రయోజనాలతో జతపరుచుము.

| భవనము | | ప్రయోజనము | |
|---|---|---|---|
| A. | జమాదర్ ఖానా | I. | సాధారణ ఆసుపత్రి/ప్రజా దవాఖానా |
| B. | కార్ఖానా | II. | రాజ సేవకుల కోసం ఇల్లు |
| C. | లాల్ మహల్ | III. | రాజ పత్రముల కార్యాలయం |
| D. | దారుష్–షిఫా | IV. | రాజ వస్తువుల భాండాగారం మరియు పరిశ్రమలు |
| | | V. | రాజు అలమరా (బీరువా) |

సరైన సమాధానమును ఎంచుకొనుము :
(1) A-II, B-I, C-V, D-III (2) A-V, B-IV, C-II, D-I
(3) A-IV, B-III, C-I, D-II (4) A-V, B-III, C-IV, D-I


www.sakshieducation.com
Scanned with OKEN Scanner

42. Consider the following statements :

A. The Buddhapadas were the most popular objects of worship.

B. Nine Buddha statues were discovered in Bairagulagutta.

C. Nelakondapalli Stupa is located in Warangal district.

D. Buddhist stupa was discovered at Sanigaram.

Which of the above statements are correct ?

(1) B, C and D only
(2) A, B, C and D
(3) A and B only
(4) A, B and C only

క్రింది ప్రకటనలను పరిగణించండి.

A. బుద్ధపాదములు ప్రసిద్ధ పూజా వస్తువులు.

B. బైరాగులగుట్టలో తొమ్మిది బుద్ధ విగ్రహాలు కనుగొన్నారు.

C. నేలకొండపల్లి స్తూపం వరంగల్ జిల్లాలో ఉంది.

D. శనిగరంలో బౌద్ధ స్తూపం కనుగొన్నారు.

పై ప్రకటనలలో ఏవి సరైనవి ?

(1) B, C మరియు D మాత్రమే
(2) A, B, C మరియు D
(3) A మరియు B మాత్రమే
(4) A, B మరియు C మాత్రమే

43. Consider the following statements.

A. Palkuriki Somanatha wrote *Basavapurana*.

B. Rameswara Pandita established Golaki Matha.

C. Vishweshwara Siva was a teacher of Kalamukha sect.

D. Sivadevayya wrote *Purusharthasara*.

Choose the correct statements :

(1) B and C
(2) A, B and D
(3) A and B
(4) A and D

క్రింది ప్రకటనలను పరిగణించండి.

A. పాలకురికి సోమనాథుడు "బసవపురాణం"ని రచించెను.

B. రామేశ్వర పండితుడు గోలకీ మఠంను స్థాపించెను.

C. కాలాముఖ శాఖ గురువు విశ్వేశ్వర శివుడు.

D. "పురుషార్థసారం"ను శివదేవయ్య రచించెను.

సరైన ప్రకటనలను ఎంచుకొనుము :

(1) B మరియు C
(2) A, B మరియు D
(3) A మరియు B
(4) A మరియు D

44. Identify the Literary organisation which was started by Suravaram Pratapa Reddy in 1941.

(1) Vignana Chandrika Parishad
(2) Vignana Vardhini Parishad
(3) Vignana Mandali
(4) Vignana Sarvaswam

1941 లో సురవరం ప్రతాపరెడ్డి ప్రారంభించిన సాహితీ సంస్థను గుర్తించండి.

(1) విజ్ఞాన చంద్రిక పరిషద్
(2) విజ్ఞాన వర్ధిని పరిషద్
(3) విజ్ఞాన మండలి
(4) విజ్ఞాన సర్వస్వం



www.sakshieducation.com

Scanned with OKEN Scanner

45. Consider the following statements :

A. Under Vetti system each caste had to supply services and goods free of charge to the landlords.

B. "Bhagela" is a person who agreed to work for a landlord under certain conditions in lieu of his debt.

Which of the above statements is/are correct ?

(1) Both A and B (2) Neither A nor B (3) A only (4) B only

క్రింది ప్రకటనలను పరిగణించండి.

A. వెట్టి వ్యవస్థలో ప్రతి కులం వారు తమ సేవలను మరియు వస్తువులను ఉచితంగా భూస్వామికి సమర్పించుకోవాల్సి ఉంటుంది.

B. కొన్ని పరిస్థితులలో భూస్వామికి తీర్చే అప్పుకు బదలుగా తాను పని చేసేటందుకు అంగీకరించిన వ్యక్తిని "భాగేల" అని అంటారు.

పైన పేర్కొన్న ప్రకటనలలో ఏది/ఏవి సరైనది/వి ?

(1) A మరియు B రెండూ (2) A, B రెండూ కావు (3) A మాత్రమే (4) B మాత్రమే

46. Who among the following said : "It is deplorable that the Government employees and other Telangana employees are continuously harmed by the Government in fixing the pay scales" ?

(1) M.S. Rajalingam (2) Ravi Narayana Reddy
(3) Pillalamarri Venkateshwarlu (4) K.L. Narasimha Rao

క్రింది వారిలో ఎవరు "ప్రభుత్వ మరియు ఇతర తెలంగాణ ఉద్యోగుల యొక్క వేతనాలను నిర్ణయించుటలో ప్రభుత్వం నిరంతరం హాని చేస్తున్నదని ఇది ఎంతో శోచనీయం" అని వ్యాఖ్యానించిరి ?

(1) యం. యస్. రాజలింగం (2) రావి నారాయణ రెడ్డి
(3) పిల్లలమర్రి వెంకటేశ్వర్లు (4) కె.ఎల్. నర్సింహరావు

47. Consider the following statements :

A. The Government of India constituted Sri Krishna Committee to examine the situation in the State of Telangana.

B. The Sri Krishna Committee solicited the suggestions and views from various stakeholders and received 20,000 petitions.

Which of the above statements is/are correct ?

(1) Both A and B (2) Neither A nor B (3) A only (4) B only

క్రింది ప్రతిపాదనలను పరిగణించుము.

A. తెలంగాణ రాష్ట్రంలోని పరిస్థితిని పరిశీలించుటకు భారత ప్రభుత్వం శ్రీకృష్ణ కమిటిని ఏర్పాటు చేసింది.

B. శ్రీకృష్ణ కమిటి అనేక వాటాదారుల నుండి సూచనలను మరియు అభిప్రాయాలను కోరి 20 వేల విజ్ఞప్తులను స్వీకరించింది.

పైన పేర్కొన్న ప్రకటనలలో ఏది/ఏవి సరైనది/వి ?

(1) A మరియు B రెండూ (2) A మరియు B రెండూ కావు (3) A మాత్రమే (4) B మాత్రమే

48. Consider the following statements with regard to St. George's Grammar School.

A. St. George's Grammar School was the first Christian Missionary School at Hyderabad.

B. It was started in 1824.

C. It was placed under Public Instruction Board in 1834.

D. W.H. Wilkinson became the first Director of Public Instruction Board.

Choose the correct statements :

(1) A and D (2) B and D (3) A and B (4) B and C

సెయింట్ జార్జి గ్రామర్ స్కూల్‌కి సంబంధించి, క్రింది ప్రకటనలను పరిగణించండి.

A. సెయింట్ జార్జి గ్రామర్ పాఠశాల, హైదరాబాదులోని మొట్టమొదటి క్రైస్తవ మిషనరీ పాఠశాల.

B. అది 1824 లో ప్రారంభమైంది.

C. 1834 దానిని పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్ బోర్డు ఆధీనంలోకి తెచ్చారు.

D. డబ్ల్యు. హెచ్. విల్కిన్‌సన్ పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్ బోర్డుకు మొట్టమొదటి డైరెక్టర్ అయ్యాడు.

సరైన ప్రకటనలను ఎంచుకొనుము :

(1) A మరియు D (2) B మరియు D (3) A మరియు B (4) B మరియు C



www.sakshieducation.com
Scanned with OKEN Scanner

49. Consider the following statements with regard to 1952 Mulki agitation.

A. By 3rd September, 1952 the Mulki agitation was intensified.

B. The students of the City College clashed with the police.

C. Police firing on the students in Hyderabad resulted in the death of some students.

D. Owning moral responsibility for the firing, the Chief Minister offered to resign from the post.

Choose the correct statements :

(1) A, B and C (2) B, C and D (3) A and B (4) B and C

1952, ముల్కీ ఉద్యమానికి సంబంధించి, క్రింది ప్రకటనలను పరిగణించండి.

A. సెప్టెంబర్, 3, 1952 నాటికి ముల్కీ ఉద్యమం తీవ్రతరమైంది.

B. సిటీ కళాశాల విద్యార్థులు పోలీసులతో ఘర్షణ పడ్డారు.

C. హైదరాబాదులో పోలీసుల కాల్పులలో కొంత మంది విద్యార్థులు మరణించారు.

D. కాల్పులకు నైతిక బాధ్యత వహిస్తూ ముఖ్యమంత్రి తన పదవికి రాజీనామా చేయడానికి సిద్ధపడ్డాడు.

సరైన ప్రకటనలను ఎంచుకొనుము :

(1) A, B మరియు C (2) B, C మరియు D (3) A మరియు B (4) B మరియు C

50. Consider the following statements with regard to Salarjung I reforms.

A. In 1865, Salarjung I introduced 'Zilla bandi' system.

B. Under this system, the state was initially divided into 15 districts.

C. Among the districts Mahboobnagar was the largest.

D. The Talukdar or collector was the head of the district.

Choose the correct statements :

(1) B, C and D (2) A, B and C (3) A and B (4) A and D

మొదటి సాలార్‌జంగ్ సంస్కరణలకు సంబంధించి ఈ క్రింది ప్రకటనలను పరిగణించండి.

A. 1865 లో, మొదటి సాలార్‌జంగ్ 'జిల్లా బంది' వ్యవస్థను ప్రవేశపెట్టెను.

B. ఈ వ్యవస్థ కింద, మొదట రాజ్యాన్ని 15 జిల్లాలుగా విభజించారు.

C. జిల్లాలలో మహబూబ్‌నగర్ పెద్దది.

D. తాలూక్‌దార్ లేదా కలక్టర్ జిల్లాకి అధికారి.

సరైన జవాబుని ఎంచుకొనుము :

(1) B, C మరియు D (2) A, B మరియు C (3) A మరియు B (4) A మరియు D

51. The National Commission for Backward Classes was assigned the Constitutional Status through :

(1) 95th Constitutional Amendment Act, 2010

(2) 102nd Constitutional Amendment Act, 2018

(3) 101st Constitutional Amendment Act, 2016

(4) 89th Constitutional Amendment Act, 2004

జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్‌కు దేని ద్వారా రాజ్యాంగబద్ధ హోదా కల్పించబడినది ?

(1) 95వ రాజ్యాంగ సవరణ చట్టం, 2010

(2) 102వ రాజ్యాంగ సవరణ చట్టం, 2018

(3) 101వ రాజ్యాంగ సవరణ చట్టం, 2016

(4) 89వ రాజ్యాంగ సవరణ చట్టం, 2004



www.sakshieducation.com
2852879292
Scanned with OKEN Scanner

52. Which of the following Amendments to the Constitution of India introduced Economically Weaker Sections (EWS) Reservations ?

(1) 103rd Amendment Act (2) 104th Amendment Act

(3) 101st Amendment Act (4) 102nd Amendment Act

క్రింది వాటిలో ఏ భారత రాజ్యాంగ సవరణ చట్టం ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్ కల్పించింది ?

(1) 103వ సవరణ చట్టం (2) 104వ సవరణ చట్టం

(3) 101వ సవరణ చట్టం (4) 102వ సవరణ చట్టం

53. Arrange the following in the descending order of Rank and Precedence :

A. Vice-president B. Former Presidents C. Prime Minister D. Speaker of Lok Sabha

Choose the correct answer :

(1) A, B, D, C (2) C, A, B, D (3) A, B, C, D (4) A, C, B, D

క్రింద పేర్కొన్న వారిని వారి ప్రాధాన్యతల ఆధారంగా అవరోహణ క్రమంలో పేర్కొనండి.

A. ఉపరాష్ట్రపతి B. మాజీ రాష్ట్రపతులు C. ప్రధాన మంత్రి D. లోక్‌సభ స్పీకర్

సరియైన సమాధానాన్ని ఎంచుకొనుము :

(1) A, B, D, C (2) C, A, B, D (3) A, B, C, D (4) A, C, B, D

54. Which of the following are the basic features of the Indian Constitution which can be drawn from the various judgements of the Supreme Court ?

A. Rule of law B. Federalism

C. Freedom and Dignity of the Individual D. The principle of separation of powers

Choose the correct answer :

(1) A and B only (2) A, B, C and D

(3) A, B and C only (4) A, B and D only

సుప్రీం కోర్టు వివిధ తీర్పులలో వెలువరించిన దాని ప్రకారం క్రింద పేర్కొన్న వాటిలో ఏవి భారత రాజ్యాంగ మౌలిక లక్షణాలు ?

A. సమ న్యాయం B. సమాఖ్య వాదం

C. స్వేచ్ఛ, వ్యక్తి గౌరవం D. అధికారాల విభజన నియమం

సరైన జవాబును ఎంచుకొనుము.

(1) A మరియు B మాత్రమే (2) A, B, C మరియు D

(3) A, B మరియు C మాత్రమే (4) A, B మరియు D మాత్రమే

55. Consider the following statements :

A. Parliament has the power to make Law on any subject matter enumerated in Union list.

B. Parliament can also make Law on any subject matter mentioned in concurrent list.

Which of the above statements is/are correct ?

(1) Both A and B (2) Neither A nor B (3) A only (4) B only

క్రింది ప్రకటనలను పరిగణించండి.

A. కేంద్ర జాబితాలోని ఏ అంశంపైన అయినా చట్టం చేసే హక్కు పార్లమెంటుకు కలదు.

B. ఉమ్మడి జాబితాలోని ఏ అంశంపైన అయినా చట్టం చేసే హక్కు కూడా పార్లమెంటు కలిగి ఉంది.

పైన పేర్కొన్న ప్రకటనలలో ఏది/ఏవి సరైనది/వి ?

(1) A మరియు B రెండూ (2) A మరియు B రెండూ కావు (3) A మాత్రమే (4) B మాత్రమే



www.sakshieducation.com
Scanned with OKEN Scanner

56. Which one of the pairs of insurgent organisations of the North East India is matched correctly with its State ?

(1) United National Liberation Front (UNLF) : Tripura
(2) Garo National Liberation Army (GNLA) : Meghalaya
(3) Kamtapur Liberation Organisation (KLO) : Manipur
(4) Kangleipak Communist Party (KCP) : Nagaland

భారత ఈశాన్య రాష్ట్రాలకు చెందిన కింది తిరుగుబాటు సంస్థలు వాటి సంబంధిత రాష్ట్రాల జతలలో ఏది సరిగా జతపరచబడినది ?

(1) యునైటెడ్ నేషనల్ లిబరేషన్ ఫ్రంట్ (UNLF) : త్రిపుర
(2) గారో నేషనల్ లిబరేషన్ ఆర్మీ (GNLA) : మేఘాలయ
(3) కమ్తాపూర్ లిబరేషన్ ఆర్గనైజేషన్ (KLO) : మణిపూర్
(4) కంగ్లీయపాక్ కమ్యూనిస్టు పార్టీ (KCP) : నాగాలాండ్

57. Consider the following statements in relation to the Panchayats :

A. Every Panchayat shall continue for Five years from the date of its First meeting.
B. State Election Commission conducts elections for Panchayats.
C. Panchayats are empowered to make laws to levi and collect taxes.

Which of the above statements is/are correct ?

(1) A, B and C (2) B and C only (3) A only (4) A and B only

పంచాయితీలకు సంబంధించి ఈ క్రింది ప్రకటనలను పరిగణించుము.

A. ప్రతి పంచాయితి దాని మొదటి సమావేశ తేది నుండి ఐదు సంవత్సరాల కాలం వరకు కొనసాగుతుంది.
B. రాష్ట్ర ఎన్నికల సంఘం పంచాయితీలకు ఎన్నికలు నిర్వహిస్తుంది.
C. పన్నులు విధించి, వసూలు చేసే చట్టాలను రూపొందించే సాధికారత పంచాయితీలకు ఉంది.

పైన పేర్కొన్న ప్రకటనలలో ఏది/ఏవి సరైనది/వి ?

(1) A, B మరియు C (2) B మరియు C మాత్రమే (3) A మాత్రమే (4) A మరియు B మాత్రమే

58. During the entire exercise of the Constituent Assembly of India, the modus operandi adopted was :

A. Secret Voting during Contestations
B. The Principle of Accommodation
C. Decision-making by Consensus
D. The Art of Selection and Modification

Choose the correct answer :

(1) A, B, C and D (2) B, C and D only
(3) A, B and C only (4) B and C only

భారత రాజ్యాంగ సభ సమావేశాల నిర్వహణ మొత్తం కార్యాచరణలో అనుసరించిన పద్ధతులు క్రింది వాటిలో ఏవి ?

A. అభ్యంతరాల విషయంలో రహస్య ఓటింగ్
B. సర్దుబాటు నియమం
C. సర్వసమ్మతితో నిర్ణయీకరణ
D. చాకచక్యమైన ఎంపిక మరియు దిద్దుబాటు

సరియైన సమాధానాన్ని ఎంచుకొనుము :

(1) A, B, C మరియు D (2) B, C మరియు D మాత్రమే
(3) A, B మరియు C మాత్రమే (4) B మరియు C మాత్రమే



www.sakshieducation.com

Scanned with OKEN Scanner

59. Match the following Fundamental Rights and Duties with the corresponding articles :

| | Rights/Duties | | Articles of Constitution |
|---|---|---|---|
| A. | Right to Freedom of Speech and Expression | I. | Article 21 |
| B. | Immunity from Double Persecution | II. | Article 19(1) (a) |
| C. | Abolition of Titles | III. | Article 18 |
| D. | Right to Legal Aid | IV. | Article 20 |
| | | V. | Article 22 |

Choose the correct answer :

(1) A-V, B-III, C-II, D-IV
(2) A-I, B-III, C-II, D-V
(3) A-V, B-I, C-IV, D-II
(4) A-II, B-IV, C-III, D-I

దిగువ ఇచ్చిన పట్టికలోని ప్రాథమిక హక్కులు, ప్రాథమిక విధులను వాటి సంబంధిత ప్రకరణలతో జతపరచుము.

| | హక్కులు / విధులు | | రాజ్యాంగ ప్రకరణ |
|---|---|---|---|
| A. | భావ ప్రకటన, స్వేచ్ఛ హక్కు | I. | ఆర్టికల్ 21 |
| B. | ఒకే తప్పుకు రెండు శిక్షల నుండి రక్షణ | II. | ఆర్టికల్ 19(1) (a) |
| C. | హోదాల రద్దు | III. | ఆర్టికల్ 18 |
| D. | న్యాయ సహాయ హక్కు | IV. | ఆర్టికల్ 20 |
| | | V. | ఆర్టికల్ 22 |

సరియైన సమాధానాన్ని ఎంచుకొనుము :

(1) A-V, B-III, C-II, D-IV
(2) A-I, B-III, C-II, D-V
(3) A-V, B-I, C-IV, D-II
(4) A-II, B-IV, C-III, D-I

60. Match the following Finance Commissions with their respective chairpersons :

| | Finance Commission | | Chairperson |
|---|---|---|---|
| A. | Twelfth | I. | N.K. Singh |
| B. | Thirteenth | II. | Dr. Vijay Kelkar |
| C. | Fourteenth | III. | Y.V. Reddy |
| D. | Fifteenth | IV. | Dr. C. Rangarajan |
| | | V. | Y.B. Chavan |

Choose the correct answer :

(1) A-III, B-II, C-I, D-IV
(2) A-IV, B-II, C-III, D-I
(3) A-II, B-I, C-V, D-IV
(4) A-IV, B-III, C-V, D-I

క్రింద పేర్కొన్న ఆర్థిక సంఘాలను వాటి చైర్మన్‌లతో జతపరచండి :

| | ఆర్థిక సంఘం | | చైర్మన్ |
|---|---|---|---|
| A. | 12వ | I. | ఎన్.కె. సింగ్ |
| B. | 13వ | II. | డా. విజయ్ కేల్కర్ |
| C. | 14వ | III. | వై.వి. రెడ్డి |
| D. | 15వ | IV. | డా. సి. రంగరాజన్ |
| | | V. | వై.బి. చౌహాన్ |

సరియైన సమాధానాన్ని ఎంచుకొనుము :

(1) A-III, B-II, C-I, D-IV
(2) A-IV, B-II, C-III, D-I
(3) A-II, B-I, C-V, D-IV
(4) A-IV, B-III, C-V, D-I

www.sakshieducation.com



Scanned with OKEN Scanner

61. Arrange the following Committees on Panchayati Raj in chronological order :

A. G.V.K. Rao Committee
B. L.M. Singhvi Committee
C. Ashok Mehta Committee
D. E.P.K. Thungan Committee

Choose the correct answer :

(1) B, C, D, A (2) C, A, B, D (3) A, D, C, B (4) D, A, B, C

క్రింద ఇవ్వబడిన పంచాయితీ రాజ్ పై ఏర్పరచిన కమిటీలను వాటి కాలానుక్రమంగా ఏర్పాటు చేయండి :

A. G.V.K. రావు కమిటి
B. L.M. సింఘ్వి కమిటి
C. అశోక్ మెహతా కమిటి
D. E.P.K. తుంగన్ కమిటి

సరియైన సమాధానాన్ని ఎంచుకొనుము :

(1) B, C, D, A (2) C, A, B, D (3) A, D, C, B (4) D, A, B, C

62. Who described Directive Principles of State Policy as 'moral precepts for the state authorities' ?

(1) Pandit Jawaharlal Nehru (2) Mahatma Gandhi
(3) Sir B.N. Rau (4) Dr. B.R. Ambedkar

రాజ్య విధాన ఆదేశిక సూత్రాలను రాజ్యాధికారుల నైతిక సంవేదనలని ఎవరు అభివర్ణించారు ?

(1) పండిత్ జవహర్‌లాల్ నెహ్రూ (2) మహాత్మా గాంధీ
(3) సర్ బి.యన్. రావ్ (4) డా. బి.ఆర్. అంబేద్కర్

63. Match the following Constitutional Amendments with their respective provisions :

| Amendments | | Provisions |
|---|---|---|
| A. 61st | I. | Constitutional Status to Co-operatives |
| B. 86th | II. | Goods and Services Tax |
| C. 97th | III. | Reduction of voting age from 21 to 18 years |
| D. 101st | IV. | Addition of 10th Schedule |
| | V. | Elementary Education as fundamental right |

Choose the correct answer :

(1) A-IV, B-II, C-V, D-I (2) A-III, B-V, C-I, D-II
(3) A-III, B-I, C-IV, D-II (4) A-V, B-III, C-I, D-IV

కింది రాజ్యాంగ సవరణలను వాటికి సంబంధించిన అంశాలతో జతపరచండి :

| సవరణలు | | అంశాలు |
|---|---|---|
| A. 61వ | I. | సహకార సంఘాలకు రాజ్యాంగబద్ధ హోదా |
| B. 86వ | II. | వస్తు, సేవల పన్ను |
| C. 97వ | III. | ఓటింగు వయస్సు 21 నుండి 18 సంవత్సరాలకు తగ్గింపు |
| D. 101వ | IV. | 10వ షెడ్యూలు చేర్చటం |
| | V. | ప్రాథమిక హక్కుగా ప్రాథమిక విద్య |

సరియైన సమాధానాన్ని ఎంచుకొనుము :

(1) A-IV, B-II, C-V, D-I (2) A-III, B-V, C-I, D-II
(3) A-III, B-I, C-IV, D-II (4) A-V, B-III, C-I, D-IV

www.sakshieducation.com



Scanned with OKEN Scanner

64. Consider the following statements :

A. Zonal Councils have been established by the State Reorganisation Act, 1956.

B. Inter-State River Water Disputes Act, 1956 provides for water Disputes Tribunals.

Which of the above statements is/are correct ?

(1) Both A and B (2) Neither A nor B (3) A only (4) B only

క్రింది ప్రకటనలను పరిగణించండి.

A. రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ చట్టం, 1956 ప్రకారం ప్రాంతీయ మండళులను ఏర్పాటు చేయడం జరిగింది.

B. అంతర్రాష్ట్ర నీటి వివాదాల చట్టం, 1956 నీటి వివాదాల ట్రిబ్యునళ్ళను ఏర్పాటు చేస్తుంది.

పైన పేర్కొన్న ప్రకటనలలో ఏది/ఏవి సరైనది/వి ?

(1) A మరియు B రెండూ (2) A లేదా B రెండూ కావు (3) A మాత్రమే (4) B మాత్రమే

65. As per the 74th Constitutional Amendment Act which of the following constitutes a transitional area ?

(1) Municipal Corporation (2) Municipal Committee

(3) Nagar Panchayat (4) Municipal Council

74వ రాజ్యాంగ సవరణ చట్టం ప్రకారం క్రింది వాటిలో ఏది పరివర్తన ప్రాంతం ?

(1) మునిసిపల్ కార్పోరేషన్ (2) మునిసిపల్ కమిటి

(3) నగర పంచాయితి (4) మునిసిపల్ కౌన్సిల్

66. Which of the following statements about the 106th Constitution Amendment Act are correct ?

A. It restores the control of the State governments and Union territories to identify socially and economically backward classes.

B. It provides for 1/3rd of the seats reserved for scheduled castes in the legislative assembly of Delhi to be reserved for women.

C. It provides for seats to be reserved for women in the legislative assembly of each state.

D. It's provisions shall come into effect after delimitation is undertaken.

Choose the correct answer :

(1) B, C and D only (2) A, B, C and D

(3) A and B only (4) A, B and C only

106వ రాజ్యాంగ సవరణకు సంబంధించి క్రింది వ్యాఖ్యలలో సరైనవి ఏవి ?

A. ఇది, సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన తరగతుల వారిని గుర్తించడానికి ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు అధికారాలను నిర్ధారించింది.

B. దీని ప్రకారం, ఢిల్లీ శాసనసభలో షెడ్యూల్ కులాలకు కేటాయించబడిన సీట్లలో 1/3 వంతు మహిళలకు కేటాయించవలసి వుంటుంది.

C. ఇది, ప్రతి రాష్ట్ర శాసనసభలో మహిళలకు సీట్లు రిజర్వ్ చేయడానికి అవకాశం కల్పించింది.

D. ఈ చట్ట నియమ నిబంధనలు అన్ని నియోజక వర్గాల పునర్విభజన తదుపరి మాత్రమే వర్తిస్తాయి.

సరియైన సమాధానాన్ని ఎంచుకొనుము :

(1) B, C మరియు D మాత్రమే (2) A, B, C మరియు D

(3) A మరియు B మాత్రమే (4) A, B మరియు C మాత్రమే



www.sakshieducation.com
Scanned with OKEN Scanner

67. Consider the following statements :

A. The Union has unlimited powers to borrow money, using the revenues of India as security, either within the country or outside the country.

B. The State has unlimited powers to borrow money, using the state's revenues as security, either within India or outside the country.

Which of the above statements is/are correct ?

(1) Both A and B (2) Neither A nor B (3) A only (4) B only

క్రింది వ్యాఖ్యలను పరిగణించండి.

A. భారతదేశ ఆదాయ వనరులను హామీగా పెట్టి దేశం లోపలనుండి గాని, బయట నుండి గాని అప్పులను తీసుకొనే అపరిమిత అధికారాలు కేంద్రానికి గలవు.

B. రాష్ట్ర ఆదాయ వనరులను హామీగా పెట్టి దేశం లోపలినుండి గాని, బయట నుండి గాని అప్పులు తీసుకొనే అపరిమిత అధికారం రాష్ట్రానికి గలదు.

పైన పేర్కొన్న వ్యాఖ్యలలో ఏది/ఏవి సరైనది/వి ?

(1) A మరియు B రెండూ (2) A మరియు B రెండూ కావు (3) A మాత్రమే (4) B మాత్రమే

68. Which of the following is NOT part of Article 3 of the Indian Constitution ?

A. Diminish the area of any State B. Increase the area of any State

C. Alter the name of any State D. Abolition of State by itself

Choose the correct answer :

(1) C only (2) B, C and D (3) A, B and C (4) D only

క్రింది వాటిలో ఏది భారత రాజ్యాంగంలోని ప్రకరణ 3 కు సంబంధించినది **కాదు** ?

A. ఏ రాష్ట్ర ప్రాంతాన్నైన తగ్గించడం B. ఏ రాష్ట్ర ప్రాంతాన్నైన పెంచడం

C. ఏ రాష్ట్ర పేరునైన మార్చడం D. ఏ రాష్ట్రమైన తనకు తానే రద్దుపరచుకోవడం

సరియైన సమాధానాన్ని ఎంచుకొనుము :

(1) C మాత్రమే (2) B, C మరియు D (3) A, B మరియు C (4) D మాత్రమే

69. Which of the following statements are correct about Fundamental Rights under the Indian Constitution ?

A. They are protected and enforced by the Constitution.

B. Fundamental Rights can be amended through the normal legislative process.

C. The Supreme Court is the guardian of Fundamental Rights.

D. All Constitutional Rights are Fundamental Rights.

Choose the correct answer :

(1) A, B and C only (2) A, C and D only

(3) A and C only (4) A and B only

భారత రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులకు సంబంధించిన క్రింది వ్యాఖ్యలలో ఏవి సరైనవి ?

A. వాటికి రాజ్యాంగం ద్వారా రక్షణ కల్పించబడి అమలుచేయబడతాయి.

B. ప్రాథమిక హక్కులు సాధారణ శాసన ప్రక్రియ ద్వారా సవరించబడతాయి.

C. ప్రాథమిక హక్కులకు భారత ఉన్నత న్యాయస్థానం (సుప్రీం కోర్టు) రక్షకుడిగా ఉంటుంది.

D. రాజ్యాంగ హక్కులన్నీ కూడా ప్రాథమిక హక్కులే.

సరియైన సమాధానాన్ని ఎంచుకొనుము :

(1) A, B మరియు C మాత్రమే (2) A, C మరియు D మాత్రమే

(3) A మరియు C మాత్రమే (4) A మరియు B మాత్రమే



www.sakshieducation.com

Scanned with OKEN Scanner

70. Consider the following statements regarding the ordinance - making power of the Governor.

A. It is not a discretionary power and must be exercised with the aid and advise of the ministers.

B. The Governor has the authority to withdraw the ordinance at any time.

Which of the above statements is/are correct ?

(1) Both A and B (2) Neither A nor B (3) A only (4) B only

గవర్నర్ ఆర్డినెన్సులను జారీ చేసే అధికారానికి సంబంధించిన క్రింది వ్యాఖ్యలను పరిగణించండి.

A. ఇది గవర్నర్ విచక్షణాధికారం కాదు, దీనిని మంత్రుల సహాయ సలహాల మేరకు చెలాయించబడుతుంది.

B. వీటిని గవర్నర్ ఏ సమయంలోనైన ఉపసంహరించుకునే అధికారం ఉంది.

పైన పేర్కొన్న వ్యాఖ్యలలో ఏది/ఏవి సరైనది/వి ?

(1) A మరియు B రెండూ (2) A మరియు B రెండూ కావు (3) A మాత్రమే (4) B మాత్రమే

71. Which one of the following is NOT part of List of Functions provided by the Government of India Act, 1935

(1) Provincial List
(2) Concurrent List
(3) Federal List
(4) Union List

ఈ క్రింది వాటిలో ఏది భారత ప్రభుత్వ చట్టం 1935 లో పొందుపరిచిన విధులలో భాగం కాదు ?

(1) ప్రావిన్షియల్ జాబితా
(2) ఉమ్మడి జాబితా
(3) ఫెడరల్ జాబితా
(4) యూనియన్ జాబితా

72. Consider the following statements with regard to the appointment of the District Court Judges :

A. The Governor of the state in consultation with the High Court appoints them.

B. A person to be appointed as the judge of a district court should have been an advocate for not less than seven years.

Which of the above statements is/are correct ?

(1) Both A and B (2) Neither A nor B (3) A only (4) B only

జిల్లా కోర్టు న్యాయమూర్తుల నియామకానికి సంబంధించి ఈ కింది ప్రకటనలను పరిగణించండి.

A. రాష్ట్ర గవర్నర్, హై కోర్టును సంప్రదించి వీరిని నియమిస్తారు.

B. ఒక వ్యక్తి జిల్లా కోర్టు న్యాయమూర్తిగా నియమించబడటానికి ఏడు సంవత్సరాలకు తక్కువ కాకుండా అడ్వకేటుగా ఉండాలి.

పైన పేర్కొన్న ప్రకటనలలో ఏది/ఏవి సరైనది/వి ?

(1) A మరియు B రెండూ (2) A మరియు B రెండూ కావు (3) A మాత్రమే (4) B మాత్రమే

73. Which among the following is a Constitutionally mandated body with the responsibility of recommending distribution of financial resources between the Union and State governments ?

(1) Finance Commission
(2) Inter State Council
(3) Zonal Council
(4) Inter State Commission

ఈ క్రింది వాటిలో రాజ్యాంగబద్ధ హోదా కలిగిన ఏ సంస్థ కేంద్ర రాష్ట్రాల మధ్య ఆర్థిక వనరుల పంపిణీకి సిఫార్సు చేస్తుంది ?

(1) ఆర్థిక సంఘం
(2) అంతర్రాష్ట్ర కౌన్సిల్
(3) ప్రాంతీయ (Zonal) కౌన్సిల్
(4) అంతర్రాష్ట్ర కమీషన్



www.sakshieducation.com
Scanned with OKEN Scanner

74. What is the composition of the present Election Commission of India ?
(1) A Chief Election Commissioner, one Joint and one Assistant Commissioner
(2) A Chief Election Commissioner and two Election Commissioners
(3) A Chief Election Commissioner and three Election Commissioners
(4) A Chief Election Commissioner and one Deputy Election Commissioner

ప్రస్తుత భారత ఎన్నికల సంఘం కూర్పు ఏమిటి ?
(1) ఒక ముఖ్య ఎలక్షన్ కమీషనర్, ఒక సంయుక్త మరియు ఒక సహాయ కమీషనర్
(2) ఒక ముఖ్య ఎన్నికల కమీషనర్ మరియు ఇద్దరు ఎన్నికల కమీషనర్లు
(3) ఒక ముఖ్య ఎలక్షన్ కమీషనర్ మరియు ముగ్గురు ఎలక్షన్ కమీషనర్లు
(4) ఒక ముఖ్య ఎలక్షన్ కమీషనర్ మరియు ఒక ఉప ఎన్నికల కమీషనర్

75. Consider the following statements regarding the preamble of the Indian Constitution.
A. It indicates the source from which the Constitution derives its authority.
B. It outlines the goals which the Constitution aims to accomplish.

Which of the above statements is/are correct ?
(1) Both A and B (2) Neither A nor B (3) A only (4) B only

భారత రాజ్యాంగ ప్రవేశికకు సంబంధించిన క్రింది వ్యాఖ్యలను పరిగణించండి :
A. ఇది, రాజ్యాంగం దానికి సంక్రమించిన అధికార మూలాల గూర్చి వివరిస్తుంది.
B. ఇది, రాజ్యాంగం సాధించాల్సిన లక్ష్యాల గూర్చి వివరిస్తుంది.

పైన పేర్కొన్న వ్యాఖ్యలలో ఏది/ఏవి సరైనది/వి ?
(1) A మరియు B రెండూ (2) A మరియు B రెండూ కావు (3) A మాత్రమే (4) B మాత్రమే

76. The Public Services Guarantee Act for time-bound service delivery was first introduced in the year 2010 in which of the following state ?
(1) Kerala (2) Rajasthan (3) Karnataka (4) Madhya Pradesh

సమయానుకూల సేవల పంపిణీ కొరకు 2010 సంవత్సరంలో ప్రజా సేవల గ్యారంటీ చట్టాన్ని ఈ కింది ఏ రాష్ట్రంలో మొదటగా ప్రారంభించినారు ?
(1) కేరళ (2) రాజస్థాన్ (3) కర్ణాటక (4) మధ్య ప్రదేశ్

77. Consider the following statements about the Supreme Court of India :
A. It is the exclusive and final interpreter of all provisions of the Constitution.
B. It has the duty to make the ideals enshrined in the Constitution a reality.
C. It has the authority to change the Preamble of the Constitution on its own.
D. Its duty extends even to the implementation of the "Directive Principles".

Which of the above statements are correct ?
(1) A, B, C and D (2) A, B and D only
(3) A and B only (4) A, B and C only

భారత ఉన్నత న్యాయ స్థానం (సుప్రీం కోర్టు)నకు సంబంధించి ప్రకటనలను పరిగణించండి.
A. ఇది రాజ్యాంగంలోని అన్ని అంశాల విషయంలో ఒక ప్రత్యేకమైన, చివరి వివరణ కర్త.
B. రాజ్యాంగంలో పొందు పరిచిన ఆదర్శాలను వాస్తవ రూపం దాల్చేట్లు చేయడం దీని ప్రధాన విధి.
C. రాజ్యాంగ ప్రవేశికను తనకు తానే మార్చే అధికారం దీనికి కలదు.
D. "ఆదేశిక సూత్రాల" అమలుకు సంబంధించి కూడా దీని విధి విస్తరించబడింది.

పైన పేర్కొన్న ప్రకటనలలో ఏవి సరైనవి ?
(1) A, B, C మరియు D (2) A, B మరియు D మాత్రమే
(3) A మరియు B మాత్రమే (4) A, B మరియు C మాత్రమే


www.sakshieducation.com
Scanned with OKEN Scanner

78. Which of the following are the methods of exercising Executive Powers of Lok Sabha ?

A. Calling Attention Motions
B. Questions and Supplementary Questions
C. Zero hour
D. No confidence motion

Choose the correct answer :

(1) B, C and D (2) B and D (3) A, B and C (4) A, B and D

క్రింది వాటిలో లోక్ సభ తన కార్యనిర్వాహక అధికారాల చెలాయింపులో వాడే పద్ధతులు ఏవి ?

A. కాలింగ్ అటెన్షన్ మోషన్
B. ప్రశ్నలు మరియు సప్లమెంటరీ ప్రశ్నలు
C. జీరో అవర్ (శూన్య గంట)
D. అవిశ్వాస తీర్మానం

సరియైన సమాధానాన్ని ఎంచుకొనుము :

(1) B, C మరియు D (2) B మరియు D (3) A, B మరియు C (4) A, B మరియు D

79. Consider the following statements regarding the "Nari Shakti Vandan Adhiniyam, 2023" :

A. It was the first bill to be considered in the new Parliament building.
B. It reserves one-third of all seats for women in the Lok Sabha and the State Legislative Assemblies.
C. Among women reserved seats, one-fourth are meant for Scheduled Castes, Scheduled Tribes and OBCs.
D. Reservation of seats for women shall cease to exist 15 years after the commencement of the Act.

Which of the above statements are correct ?

(1) A, B and D only (2) A and D only
(3) A and B only (4) A, B and C only

"నారీ శక్తి వందన్ అధినియం, 2023" కు సంబంధించిన క్రింది ప్రకటనలను పరిగణించండి.

A. నూతన పార్లమెంటు భవనంలో పరిశీలనకు వచ్చిన మొదటి బిల్లు ఇది.
B. ఇది లోక్‌సభ, రాష్ట్ర శాసన సభలలో మూడవ (3) వంతు స్థానాలు స్త్రీలకు (reserve) కేటాయిస్తుంది.
C. స్త్రీలకు కేటాయించబడే సీట్లలో నాల్గవ వంతు షెడ్యూల్డ్ కులాలు, తెగలకు, ఇతర బలహీన వర్గాలకు కేటాయిస్తుంది.
D. ఈ చట్టం అమలులోకి వచ్చిన 15 సంవత్సరాల తరువాత స్త్రీలకు రిజర్వేషన్లు ఉండవు.

పైన పేర్కొన్న ప్రకటనలలో ఏవి సరైనవి ?

(1) A, B మరియు D మాత్రమే (2) A మరియు D మాత్రమే
(3) A మరియు B మాత్రమే (4) A, B మరియు C మాత్రమే

80. M.P. Bezbaruah Committee was appointed to look into :

(1) Naga-Kuki Violence
(2) Disputes among North East States
(3) Concerns of the people of the North East living in other parts of the country.
(4) Manipur Violence

ఎం.పి. బెజ్‌బారువ కమిటీ నియామకం దేనికి సంబంధించినది.

(1) నాగ-కుకి హింస
(2) ఈశాన్య రాష్ట్రాల వివాదాలు
(3) దేశంలోని ఇతర ప్రాంతాలలో నివశిస్తున్న ఈశాన్య రాష్ట్రాల ప్రజలకు సంబంధించినది
(4) మణిపూర్ హింస

www.sakshieducation.com 28528792



Scanned with OKEN Scanner

81. Consider the following statements :

A. National Human Rights Commission was established as per the Protection of Human Rights Act, 1993.

B. National Human Rights Commission came into being in response to the UN Security Council resolution.

Which of the above statements is/are correct ?

(1) Both A and B (2) Neither A nor B

(3) A only (4) B only

క్రింది ప్రకటనలను పరిగణించండి.

A. మానవ హక్కుల రక్షణ చట్టం, 1993 ప్రకారం జాతీయ మానవ హక్కుల సంఘాన్ని ఏర్పాటు చేశారు.

B. ఐక్య రాజ్య సమితి భద్రతా మండలి తీర్మానం మేరకు జాతీయ మానవ హక్కుల సంఘం ఏర్పాటు చేయబడింది.

పైన పేర్కొన్న ప్రకటనలలో ఏది/ఏవి సరైనది/వి ?

(1) A మరియు B రెండూ (2) A లేదా B రెండూ కావు

(3) A మాత్రమే (4) B మాత్రమే

82. Which one of the following statements is correct ?

(1) Minority institutions are exempted from state grants.

(2) Governors are empowered to identify SC and STs in their respective states.

(3) There is no definition of Scheduled Castes and Scheduled Tribes in the Constitution.

(4) Religious minorities alone have rights to establish educational institutions.

ఈ క్రింది వ్యాఖ్యలలో ఏది ఒప్పు ?

(1) అల్ప సంఖ్యాక వర్గాల సంస్థలకు రాష్ట్ర గ్రాంట్ల నుండి మినహాయింపు ఉంది.

(2) ఆయా రాష్ట్రాల గవర్నర్‌లకు వారి రాష్ట్రాలలో షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలను గుర్తించే అధికారం ఉంది.

(3) రాజ్యాంగంలో షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగలు అనేదానికి నిర్వచనం లేదు.

(4) మతపరమైన అల్పసంఖ్యాక వర్గాలకు మాత్రమే విద్యా సంస్థలను ఏర్పాటు చేసుకునే హక్కు కలదు.

83. Indian Constitution provides the residuary power to the Union. This provision is derived from which of the following country ?

(1) Australia (2) France

(3) Canada (4) U.S.A.

భారత రాజ్యాంగం కేంద్రానికి అవశిష్ట అధికారాలను కల్పించింది. ఈ పద్ధతి క్రింది ఏ దేశం నుండి సంగ్రహించబడినది ?

(1) ఆస్ట్రేలియా (2) ఫ్రాన్స్

(3) కెనడా (4) అమెరికా సంయుక్త రాష్ట్రాలు

84. Consider the following statements :

A. The Niti Aayog was established in 2015 to replace the Planning Commission.

B. The governing council of Niti Aayog consists only of Chief Ministers of all States.

Which of the above statements is/are correct ?

(1) Both A and B (2) Neither A nor B (3) A only (4) B only

క్రింది ప్రకటనలను పరిశీలించుము :

A. 2015 లో నీతి ఆయోగ్‌ను ప్రణాళికా సంఘం స్థానంలో ఏర్పాటు చేశారు.

B. నీతి ఆయోగ్ పాలక మండలిలో రాష్ట్రాల ముఖ్యమంత్రులు మాత్రమే ఉంటారు.

పైన పేర్కొన్న ప్రకటనలలో ఏది/ఏవి సరైనది/వి ?

(1) A మరియు B రెండూ (2) A మరియు B రెండూ కావు (3) A మాత్రమే (4) B మాత్రమే



www.sakshieducation.com

Scanned with OKEN Scanner

85. Consider the following statements about introduction of 'None of the above (NOTA)' in the elections :
A. The Supreme Court of India Pronounced the judgement regarding NOTA in 2013.
B. The Parliament of India passed a law for introduction of NOTA in 2011.
C. If NOTA gets the highest votes in an election, the election to that seat will be reconducted.
D. A Public Interest Litigation (PIL) contributed for introduction of NOTA.

Choose the correct statements :

(1) A, C and D only
(2) A and D only
(3) A and B only
(4) A, B and C only

ఎన్నికలలో "పై ఏదీయు కాదు" (నోటా)కు సంబంధించి క్రింది ప్రకటనలను పరిగణించండి.
A. భారత ఉన్నత న్యాయస్థానం 2013 లో 'నోటా'కు సంబంధించిన తీర్పును వెలువరించింది.
B. ఎన్నికలలో 'నోటా' ను ప్రవేశపెట్టడానికి భారత పార్లమెంటు 2011 లో చట్టం చేసింది.
C. ఒక వేళ ఎన్నికలో మిగతా అభ్యర్థుల కంటె నోటాకు అత్యధిక ఓట్లు పడినట్లయితే ఆ స్థానానికి తిరిగి ఎన్నిక నిర్వయించబడుతుం
D. ఒక ప్రజా ప్రయోజన వ్యాజ్యం (PIL) నోటాను ప్రవేశపెట్టడానికి దారి తీసింది.

సరియైన ప్రకటనలను ఎంచుకొనుము :

(1) A, C మరియు D మాత్రమే
(2) A మరియు D మాత్రమే
(3) A మరియు B మాత్రమే
(4) A, B మరియు C మాత్రమే

86. Identify the correct pair :

| | | | |
|---|---|---|---|
| (1) | Prohibition | : | Issued against administrative agencies |
| (2) | Habeas Corpus | : | To desist from perpetrating an unlawful act |
| (3) | Certiorari | : | Issued by a higher court to lower court |
| (4) | Quo-Warranto | : | With what authority |

సరైన జతను గుర్తించండి :

| | | | |
|---|---|---|---|
| (1) | ప్రోహిబిషన్ | : | పాలన ఏజెన్సీలకు వ్యతిరేకంగా ఇవ్వబడుతుంది |
| (2) | హెబియస్ కార్పస్ | : | చట్ట విరుద్ధమైన చర్యకు పాల్పడకుండా ఉండేందుకు |
| (3) | సెర్షియోరరి | : | ఎగువ కోర్టునుండి దిగువ కోర్టులకు ఇచ్చేది |
| (4) | కో-వారెన్టో | : | ఏ అధికారం ద్వారా |

87. Which of the following acts are administered by The Internal Security Division-I (IS-I) of the Ministry of Ho Affairs, Government of India ?
A. The Sikh Gurudwaras Act, 1925
B. The Explosive Substances Act, 1908
C. The Special Protection Group Act, 1988
D. The Place of Worship (Special Provision) Act, 1991

Choose the correct answer :

(1) B and C only
(2) A, B and C only
(3) A, B, C and D
(4) B, C and D only

భారత ప్రభుత్వ గృహ మంత్రిత్వ శాఖలోని అంతర్గత భద్రతా విభాగం-I (IS-I) ద్వారా క్రింది ఏ చట్టాలు నిర్వహించబడతాయి ?
A. సిక్కు గురుద్వారాల చట్టం, 1925
B. పేలుడు పదార్థాల చట్టం, 1908
C. స్పెషల్ ప్రొటెక్షన్ గ్రూపు చట్టం, 1988
D. ప్రార్థనా స్థలం (ప్రత్యేక నిబంధనలు) చట్టం, 1991

సరైన జవాబును ఎంచుకొనుము :

(1) B మరియు C మాత్రమే
(2) A, B మరియు C మాత్రమే
(3) A, B, C మరియు D
(4) B, C మరియు D మాత్రమే



www.sakshieducation.com
Scanned with OKEN Scanner

88. The registration of Political Parties is governed by which of the following provision of the Representation of Peoples Act, 1951 ?

(1) Section 32A (2) Section 34C (3) Section 29A (4) Section 30B

ప్రజా ప్రాతినిధ్యం చట్టం, 1951 లోని క్రింది ఏ నియమం (provision) ప్రకారం రాజకీయ పార్టీల నమోదు (రిజిస్ట్రేషన్) చేయబడుతుంది ?

(1) సెక్షన్ 32A (2) సెక్షన్ 34C (3) సెక్షన్ 29A (4) సెక్షన్ 30B

89. Consider the following statements regarding Economically Weaker Sections (EWS) reservations :

A. The non-availability of a suitable candidate under EWS shall be carried forward to as a backlog vacancy in the next recruitment year.

B. The EWS benefit can be taken by a candidate whose gross annual income is below 8 Lakhs.

Which of the above statements is/are correct ?

(1) Both A and B (2) Neither A nor B (3) A only (4) B only

ఆర్థికంగా వెనుకబడిన వర్గాల (EWS) రిజర్వేషన్లకు సంబంధించి క్రింది ప్రకటనలను పరిగణించండి.

A. EWS క్యాటగరిలో సరైన అభ్యర్థి లేని యెడల అట్టి ఖాళీని తదుపరి నియామకంకు బ్యాక్‌లాగ్ వేకెన్సీగా చూపబడుతుంది.

B. EWS కోటాలో ప్రయోజనం పొందే అభ్యర్థి సంవత్సర స్థూల ఆదాయం ఎనిమిది (8) లక్షలకు మించరాదు.

పైన పేర్కొన్న ప్రకటనలలో ఏది/ఏవి సరైనది/వి ?

(1) A మరియు B రెండూ (2) A మరియు B రెండూ కావు (3) A మాత్రమే (4) B మాత్రమే

90. Consider the following statements :

A. The National Foundation for Communal Harmony provides assistance to the children of families affected by communal, caste, ethnic or terrorist violences, which fracture social harmony.

B. The National Foundation of Communal Harmony confers awards to individuals and organisation.

Which of the above statements is/are correct ?

(1) Both A and B (2) Neither A nor B (3) A only (4) B only

క్రింది ప్రకటనలను పరిగణించండి.

A. సామాజిక సామరస్యాన్ని దెబ్బ తీసే మత, కుల, జాతి లేదా తీవ్రవాద హింసల ద్వారా విచ్ఛిన్నం కాబడిన కుటుంబాల పిల్లలకు జాతీయ మత సామరస్య ఫౌండేషన్ సహాయం అందిస్తుంది.

B. జాతీయ మత సామరస్య ఫౌండేషన్ వ్యక్తులకు, సంస్థలకు అవార్డులు ఇస్తుంది.

పైన పేర్కొన్న ప్రకటనలలో ఏది/ఏవి సరైనది/వి ?

(1) A మరియు B రెండూ (2) A, B రెండూ కావు (3) A మాత్రమే (4) B మాత్రమే

91. Consider the following statements regarding the Directive Principles of State Policy.

A. Article 39A directs the State to ensure the participation of workers in the management of industry.

B. Article 43A directs the State to provide the free legal aid to the poor.

Which of the above statements is/are correct ?

(1) Both A and B (2) Neither A nor B (3) A only (4) B only

రాజ్య విధాన ఆదేశిక సూత్రాలకు సంబంధించిన క్రింది వ్యాఖ్యలను పరిగణించండి.

A. 39A ప్రకరణ పరిశ్రమల నిర్వహణలో కార్మికులకు భాగస్వామ్యం కల్పించేట్లు రాజ్యాన్ని నిర్దేశిస్తుంది.

B. 43A ప్రకరణ పేదవారికి ఉచిత న్యాయ సహాయం కల్పించేటట్లు రాజ్యాన్ని నిర్దేశిస్తుంది.

పైన పేర్కొన్న వ్యాఖ్యలలో ఏది/ఏవి సరైనది/వి ?

(1) A మరియు B రెండూ (2) A మరియు B రెండూ కావు (3) A మాత్రమే (4) B మాత్రమే



www.sakshieducation.com
Scanned with OKEN Scanner

92. Consider the following statements in relation to the Supreme Court of India :

A. The Supreme Court holds the primary jurisdiction with respect to the disputes between the States or Union and the States.

B. Original jurisdiction refers to those cases/disputes which at the first stance initiated at other courts.

Which of the above statements is/are correct ?

(1) Both A and B (2) Neither A nor B (3) A only (4) B only

భారత సుప్రీం కోర్టుకు సంబంధించి క్రింది ప్రకటనలను పరిగణించండి.

A. అంతర్‌రాష్ట్ర వివాదాలు, కేంద్ర-రాష్ట్రాల మధ్య వివాదాలు సుప్రీం కోర్టు ప్రాథమిక విచారణ పరిధిలోకి వస్తాయి.

B. అసలు అధికార పరిధి (ఒరిజినల్ జురిస్‌డిక్షన్) ఇతర కోర్టులలో ఆరంభమయ్యే కేసులు/వివాదాలను సూచిస్తుంది.

పైన పేర్కొన్న ప్రకటనలలో ఏది/ఏవి సరైనది/వి ?

(1) A మరియు B రెండూ (2) A మరియు B రెండూ కావు (3) A మాత్రమే (4) B మాత్రమే

93. The new Law 'Bharatiya Sakshya Adhiniyam' has replaced which of the following ?

(1) The Code of Criminal Procedure (2) The Indian Evidence Act

(3) The Customs and Tariff Act (4) The Indian Penal Code

కొత్త చట్టం 'భారతీయ సాక్ష్య అధినియం' ఈ క్రింది దేనిని పున: స్థాపితం (replace) చేసింది ?

(1) ది కోడ్ ఆఫ్ క్రిమినల్ ప్రొసీజర్ (2) ది ఇండియన్ ఎవిడెన్స్ (యాక్ట్) చట్టం

(3) ది కస్టమ్స్ అండ్ టారిఫ్ (యాక్ట్) చట్టం (4) ది ఇండియన్ పీనల్ కోడ్

94. Consider the following statements :

A. Indian Constitution has three lists Union list, State list and Concurrent list.

B. Under Indian Constitution, there is distribution of Legislative, Financial and administrative powers between Union and States.

Which of the above statements is/are correct ?

(1) Both A and B (2) Neither A nor B (3) A only (4) B only

క్రింది ప్రకటనలను పరిగణించండి.

A. భారత రాజ్యాంగం కేంద్ర జాబితా, రాష్ట్ర జాబితా, ఉమ్మడి జాబితా అనే మూడు అంశాలను కలిగి వుంది.

B. కేంద్ర, రాష్ట్రాల మధ్య శాసన, ఆర్థిక, పాలన అధికారాల పంపిణీ గురించి భారత రాజ్యాంగంలో పేర్కొనబడింది.

పైన పేర్కొన్న ప్రకటనలలో ఏది/ఏవి సరైనది/వి ?

(1) A మరియు B రెండూ (2) A మరియు B రెండూ కావు (3) A మాత్రమే (4) B మాత్రమే



www.sakshieducation.com

Scanned with OKEN Scanner

95. Which of the following Fundamental Rights are granted to Foreigners in India ?
A. Cultural and Educational Rights
B. Equality before the Law
C. Protection of life and Personal Liberty
D. Protection from discrimination on grounds of religion, race, caste, sex or place of birth

Choose the correct answer :
(1) C and D only
(2) B and C only
(3) A and B only
(4) B and D only

భారతదేశంలోని విదేశీయులకు ఎటువంటి ప్రాథమిక హక్కులు మంజూరు చేయబడినవి ?
A. సాంస్కృతిక మరియు విద్యా హక్కులు
B. చట్టం ముందు సమానత్వం
C. జీవితం మరియు వ్యక్తిగత స్వేచ్ఛ రక్షణ
D. మత, జాతి, కుల, లింగ లేదా జన్మ స్థల పరమైన విపక్ష నుండి రక్షణ

సరియైన సమాధానాన్ని ఎంచుకొనుము :
(1) C మరియు D మాత్రమే
(2) B మరియు C మాత్రమే
(3) A మరియు B మాత్రమే
(4) B మరియు D మాత్రమే

96. Arrange the following developments in the context of evolution of the Indian Constitution in the chronological order :
A. Cripps Mission
B. The Indian Independence Act
C. Passing of the Constitution
D. The Mountbatten Plan

Choose the correct answer :
(1) A, D, B, C
(2) D, A, C, B
(3) D, A, B, C
(4) A, B, D, C

భారత రాజ్యాంగ పరిణామ క్రమంలో చోటుచేసుకున్న సంఘటనలను కాలక్రమానుసారంగ అమర్చండి.
A. క్రిప్స్ రాయభారం
B. భారత స్వాతంత్ర్య చట్టం
C. రాజ్యాంగ ఆమోదం
D. మౌంటుబాటన్ ప్రణాళిక

సరియైన సమాధానాన్ని ఎంచుకొనుము :
(1) A, D, B, C
(2) D, A, C, B
(3) D, A, B, C
(4) A, B, D, C

97. Consider the following statements :

**Assertion A :** Article 368 empowers the Parliament to amend the Constitution.

**Reason R :** Parliament has power to amend any part of the Constitution except basic structure of Indian Constitution.

Choose the correct answer :
(1) A is false, but R is true
(2) Both A and R are true but R is not the correct explanation of A
(3) A is true but R is false
(4) Both A and R are true and R is the correct explanation of A

క్రింది వ్యాఖ్యనలను పరిశీలింపుము :

**నిశ్చిత వాక్యం A :** ఆర్టికల్ 368 రాజ్యాంగ సవరణకు సంబంధించిన అధికారాన్ని పార్లమెంటుకు కల్పిస్తుంది.

**కారణం R :** భారత రాజ్యాంగ ప్రాథమిక నిర్మాణాన్ని మినహాయించి, మిగిలిన ఏ భాగాన్నైయినా సవరించే అధికారం పార్లమెంటుకు ఉంది.

సరియైన సమాధానాన్ని ఎంచుకొనుము :
(1) A తప్పు కాని R సరైనది
(2) A మరియు R రెండూ సరైనవే కాని R, A కు సరైన వివరణ కాదు
(3) A సరైనది కాని R తప్పు
(4) A మరియు R రెండూ సరైనవే మరియు R, A కు సరైన వివరణ


www.sakshieducation.com
Scanned with OKEN Scanner

98. The anti-defection law deals with the situations of defection in Parliament or State Legislatures by :

A. Members of a political party
B. Independent members
C. Nominated members

Choose the correct answer :

(1) A and C only
(2) A only
(3) A and B only
(4) A, B and C

ఫిరాయింపుల నిరోధక చట్టం పార్లమెంటు లేదా రాష్ట్ర శాసన సభలలో, ఈ క్రింది ఏ ఫిరాయింపులకు వర్తిస్తుంది :

A. రాజకీయ పార్టీ సభ్యులు
B. స్వతంత్ర సభ్యులు
C. నామినేటెడ్ సభ్యులు

సరియైన సమాధానాన్ని ఎంచుకొనుము :

(1) A మరియు C మాత్రమే
(2) A మాత్రమే
(3) A మరియు B మాత్రమే
(4) A, B మరియు C

99. Consider the following statements with reference to the Election Commission of India :

A. Part XV of the Constitution deals with the establishment of the Election Commission.
B. It was made multi member body by the representation of the people (Amendment Act) 1996.
C. The Chief Election Commissioner can be removed from the office only through a process of removal si to a Supreme Court Judge.

Which of the above statements is/are correct ?

(1) A and C only
(2) A, B and C
(3) A and B only
(4) B only

భారత ఎన్నికల సంఘంనకు సంబంధించి ఈ క్రింది ప్రకటనలను పరిగణించండి.

A. రాజ్యాంగంలోని భాగం XV ఎన్నికల సంఘం ఏర్పాటునకు సంబంధించినది.
B. ప్రజాప్రాతినిధ్య (సవరణ చట్టం) 1996 ద్వారా దీనిని బహుళ సభ్యుల సంస్థగా మార్చినారు.
C. ఒక సుప్రీం కోర్టు న్యాయమూర్తి తొలగింపు విధానం మాదిరిగానే ప్రధాన ఎన్నికల కమీషనర్‌ను తొలగించవచ్చును.

పైన పేర్కొన్న ప్రకటనలలో ఏది/ఏవి సరైనది/వి ?

(1) A మరియు C మాత్రమే
(2) A, B మరియు C
(3) A మరియు B మాత్రమే
(4) B మాత్రమే

100. Which of the following are part of 'Smart Solutions' in the Smart City Project ?

A. E-Governance and Citizen Services
B. Innovation Index Centers
C. Energy Management
D. Urban Mobility

Choose the correct answer :

(1) A and B only
(2) A, C and D only
(3) A, B and C only
(4) A, B, C and D

ఆకర్షణీయ నగరాల పథకం (Smart City Project) లో తెలిపిన 'ఆకర్షణీయ పరిష్కారాలు' క్రింద ఇవ్వబడిన వాటిలో ఏవి ?

A. ఎలక్ట్రానిక్ పాలన మరియు పౌర సేవలు
B. నవీకరణ సూచీ కేంద్రాలు
C. విద్యుత్ నిర్వహణ
D. నగర చలనశీలత

సరియైన సమాధానాన్ని ఎంచుకొనుము :

(1) A మరియు B మాత్రమే
(2) A, C మరియు D మాత్రమే
(3) A, B మరియు C మాత్రమే
(4) A, B, C మరియు D



www.sakshieducation.com
Scanned with OKEN Scanner

101. Which of the following statement(s) is/are correct ?

A. The Santhals are one of the most important Tribes of India and they inhabit a vast area stretching from Bihar to the present Bangladesh.

B. Santhal Pargana is the centre of their land and they speak Mundari dialect.

Choose the correct answer :

(1) Both A and B
(2) Neither A nor B
(3) A only
(4) B only

క్రింది వ్యాక్యాలలో ఏది/ఏవి ఒప్పు ?

A. సంతాల్ తెగ భారతదేశంలోని అత్యంత ముఖ్యమైన తెగలలో ఒకటి మరియు వారు బీహార్ నుండి ప్రస్తుత బంగ్లాదేశ్ వరకు విస్తరించి ఉన్న విస్తారమైన ప్రాంతంలో నివసిస్తున్నారు.

B. సంతాల్ పరగణ వారి భూప్రాంతానికి కేంద్రం మరియు వారు ముండారి మాండలికం మాట్లాడతారు.

సరైన సమాధానం ఎంచుకొనుము :

(1) A మరియు B రెండూ
(2) A మరియు B రెండూ కావు
(3) A మాత్రమే
(4) B మాత్రమే

102. The process in which the proportion of children in the population decreases and those of old persons increases is known as :

(1) The golden age
(2) The demographic dividend
(3) The graying of population
(4) The ageing of population

జనాభాలో పిల్లల అనుపాతం తగ్గడం మరియు వృద్ధుల సంఖ్య పెరిగే ప్రక్రియను ఏమని అంటారు ?

(1) స్వర్ణయుగం
(2) డెమోగ్రాఫిక్ డివిడెండ్
(3) ది గ్రేయింగ్ ఆఫ్ పాపులేషన్
(4) జనాభా యొక్క వృద్ధాప్యం (ది ఏజింగ్ ఆఫ్ పాపులేషన్)

103. Match the following :

| | Act | | Year |
|---|---|---|---|
| A. | The Prohibition of Child Marriage Act | I. | 1956 |
| B. | The Immoral Traffic (Prevention) Act | II. | 1994 |
| C. | The Dowry Prohibition Act | III. | 2006 |
| D. | The Pre-Conception and Pre-Natal Diagnostic Techniques (Prohibition of Sex Selection) (PC and PNDT) Act. | IV. | 1961 |

Choose the correct answer :

(1) A-IV, B-III, C-II, D-I
(2) A-III, B-I, C-IV, D-II
(3) A-I, B-II, C-III, D-IV
(4) A-II, B-III, C-I, D-IV

క్రింది వాటిని జతపర్చుము :

| | చట్టం | | సంవత్సరం |
|---|---|---|---|
| A. | బాల్య వివాహాల నిషేధ చట్టం | I. | 1956 |
| B. | అనైతిక రవాణ (నివారణ) చట్టం | II. | 1994 |
| C. | వరకట్న నిషేధ చట్టం | III. | 2006 |
| D. | ప్రి-కన్సెప్షన్ అండ్ ప్రి-నటల్ డయగ్నోస్టిక్ టెక్నిక్స్ (లింగ ఎంపిక నిషేధ) (PC మరియు PNDT) చట్టం | IV. | 1961 |

సరైన సమాధానం ఎంచుకొనుము :

(1) A-IV, B-III, C-II, D-I
(2) A-III, B-I, C-IV, D-II
(3) A-I, B-II, C-III, D-IV
(4) A-II, B-III, C-I, D-IV

Y



www.sakshieducation.com

Scanned with OKEN Scanner

104. The Cheyutha Pension Scheme of Telangana government supports :

A. Widows
B. Old people
C. Persons with Disabilities
D. Transgenders

Choose the correct answer :

(1) B, C and D only
(2) A, C and D only
(3) A, B, C and D
(4) A, B and C only

తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న చేయూత పెన్షన్ పథకం ద్వారా లబ్ధి పొందేవారు :

A. వితంతువులు
B. వృద్ధులు
C. వికలాంగులు
D. ట్రాన్స్‌జెండర్స్

సరైన సమాధానం ఎంచుకొనుము :

(1) B, C మరియు D మాత్రమే
(2) A, C మరియు D మాత్రమే
(3) A, B, C మరియు D
(4) A, B మరియు C మాత్రమే

105. Which of the following statement(s) is/are correct regarding Aghornath Chattopadhyay ?

A. Aghornath Chattopadhyay advocated for the abolition of child marriages and to allow widow remarriages.
B. He established the Young Men's Improvement Society for the spread of his ideas and activities.

Choose the correct answer :

(1) Both A and B
(2) Neither A nor B
(3) A only
(4) B only

అఘోర్‌నాథ్ ఛటోపాధ్యాయకు సంబంధించి క్రింది వ్యాఖ్యలలో ఏది/ఏవి ఒప్పు ?

A. అఘోరనాథ్ ఛటోపాధ్యాయ్ బాల్య వివాహాలను రద్దు చేయాలని మరియు వితంతు పునర్వివాహాలను అనుమతించాలని వాదించారు.
B. తన ఆలోచనలు మరియు కార్యకలాపాల వ్యాప్తి కోసం యువకుల అభివృద్ధి సమాజం (యంగ్ మెన్స్ ఇంప్రూవ్‌మెంట్ సొసైటి) స్థాపించారు.

సరైన సమాధానం ఎంచుకొనుము :

(1) A మరియు B రెండూ
(2) A మరియు B రెండూ కావు
(3) A మాత్రమే
(4) B మాత్రమే

106. Which of the following statements regarding the Integrated Child Development Scheme (ICDS) are correct ?

A. It was launched in India on 2nd October 2015.
B. The first ICDS project was launched in Jama Masjid Delhi.
C. It laid the foundation for proper psychological, physical and social development of children.
D. It aimed to reduce the incidence of mortality, morbidity, malnutrition and school dropouts.

Choose the correct answer :

(1) A, C and D only
(2) A, B, C and D
(3) A, B and D only
(4) B, C and D only

సమీకృత బాలల అభివృద్ధి పథకం (ICDS) గురించి ఇచ్చిన క్రింది వ్యాఖ్యలలో ఏవి ఒప్పు ?

A. దీనిని అక్టోబరు 2, 2015 నాడు భారతదేశంలో ప్రారంభించారు.
B. మొట్టమొదటి ICDS ప్రాజెక్టును ఢిల్లీ జామా మసీదులో ప్రారంభించారు.
C. ఇది పిల్లల సరైన మానసిక, శారీరక మరియు సామాజిక అభివృద్ధికి పునాది వేసింది.
D. మరణాలు, అనారోగ్యం, పోషకాహార లోపం మరియు బడి మానేసే సంఘటనలను తగ్గించడం దీని లక్ష్యం.

సరైన సమాధానం ఎంచుకొనుము :

(1) A, C మరియు D మాత్రమే
(2) A, B, C మరియు D
(3) A, B మరియు D మాత్రమే
(4) B, C మరియు D మాత్రమే



www.sakshieducation.com
Scanned with OKEN Scanner

107. Upto 2016, how many times the National Commission for Backward Classes has been reconstituted ?
(1) 7 (2) 8 (3) 5 (4) 6

2016 వరకు వెనుకబడిన తరగతుల జాతీయ కమిషన్ ఎన్ని సార్లు పునర్నిర్మించబడింది ?
(1) 7 (2) 8 (3) 5 (4) 6

108. What is the name of the first Start-up from Telangana that joined the unicorn club ?
(1) Drawing Box (2) Drone Box (3) Darwin Box (4) Drawin Box

తెలంగాణ నుంచి యూనికార్న్ క్లబ్‌లో చేరిన తొలి స్టార్టప్ పేరేమిటి ?
(1) డ్రాయింగ్ బాక్స్ (2) డ్రోన్ బాక్స్ (3) డార్విన్ బాక్స్ (4) డ్రాయిన్ బాక్స్

109. Which of the following schemes provide self-employment to the women members of the rural poor families by mobilizing them into self-help groups (SHGs) ?
(1) Deen Dayal Antyodaya Yojana - National Rural Livelihoods Mission (DAY - NRLM)
(2) Pradhan Mantri Gram Sadak Yojana (PMGSY)
(3) Rural Self-Employment and Training Institutes (RSETIs)
(4) Shyama Prasad Mukherjee Rurban Mission (SPMRM)

గ్రామీణ పేద కుటుంబాల్లోని మహిళా సభ్యులను స్వయం సహాయక బృందాలుగా సమీకరించడం ద్వారా స్వయం ఉపాధి కల్పించే పథకం ఏది ?
(1) దీన దయాళ్ అంత్యోదయ యోజన–జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్
(2) ప్రధాన మంత్రి గ్రామ్ సడక్ యోజన
(3) గ్రామీణ స్వయం ఉపాధి మరియు శిక్షణ సంస్థలు
(4) శ్యామా ప్రసాద్ ముఖర్జీ రుర్బన్ మిషన్

110. Match the following **List - I** with **List - II** :

| | List - I | | List - II |
|---|---|---|---|
| A. | Kauldar | I. | Village Accountant |
| B. | Mirasdar | II. | Hereditary Landholders |
| C. | Watandar | III. | Tenant Cultivator |
| D. | Patwari | IV. | Village Landholders |
| | | V. | Village Head |

Choose the correct answer :
(1) A-IV, B-V, C-III, D-II (2) A-III, B-II, C-V, D-I
(3) A-II, B-III, C-V, D-IV (4) A-III, B-IV, C-II, D-I

క్రింది జాబితా – I లోని అంశాలను జాబితా – II తో జతపర్చుము.

| | జాబితా – I | | జాబితా – II |
|---|---|---|---|
| A. | కౌలుదారు | I. | గ్రామ అకౌంటెంట్ |
| B. | మిరాసిదారు | II. | వారసత్వ భూస్వాములు (Hereditary Landholders) |
| C. | వతన్‌దారు | III. | కౌలు రైతు |
| D. | పట్వారి | IV. | గ్రామ భూస్వాములు (Village Landholders) |
| | | V. | గ్రామ పెద్ద |

సరైన సమాధానం ఎంచుకొనుము :
(1) A-IV, B-V, C-III, D-II (2) A-III, B-II, C-V, D-I
(3) A-II, B-III, C-V, D-IV (4) A-III, B-IV, C-II, D-I



www.sakshieducation.com
Scanned with OKEN Scanner

111. The Commission of Inquiry for Scheduled Tribe constituted by the government of Telangana is :

(1) Nijalingappa Commission
(2) Usha Mehra Commission
(3) Chellappa Commission
(4) Chennappa Commission

షెడ్యూల్డ్ తెగల కోసం తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిషన్ ఆఫ్ ఇంక్వైరి పేరు :

(1) నిజలింగప్ప కమిషన్
(2) ఉషా మెహ్రా కమిషన్
(3) చెల్లప్ప కమిషన్
(4) చెన్నప్ప కమిషన్

112. Which of the following statements about the National Commission for Scheduled Tribe (NCST) are correct?

A. It was set-up under the provision of Article 338A of the Constitution.
B. The Commission receives representation pertaining to grievances and violation of safeguarding land rig provided for STs.
C. The first National Commission for STs was constituted in March 2004.
D. The term of Office of Chairperson and each member is five years from the date of assumption of charge

Choose the correct answer :

(1) A, B, C and D
(2) A and D only
(3) A and B only
(4) A, B and C only

షెడ్యూల్డ్ తెగల జాతీయ కమీషన్ గురించిన కింది వ్యాఖ్యలలో ఏవి సరైనవి ?

A. ఇది రాజ్యాంగంలోని ఆర్టికల్ 338A ప్రకారం ఏర్పాటు చేయబడింది.
B. షెడ్యూల్డ్ తెగల కోసం నిర్దేశించిన భూ హక్కుల ఉల్లంఘనలు మరియు ఫిర్యాదులకు సంబంధించిన ధరఖాస్తులను కమి స్వీకరిస్తుంది.
C. షెడ్యూల్డ్ తెగల కోసం మొదటి జాతీయ కమిషన్ మార్చి 2004 లో ఏర్పాటు చేయబడింది.
D. ఛైర్‌పర్సన్ మరియు ప్రతి సభ్యుని పదవీ కాలం బాధ్యతలు స్వీకరించిన తేది నుండి ఐదు సంవత్సరాలు.

సరైన సమాధానం ఎంచుకొనుము :

(1) A, B, C మరియు D
(2) A మరియు D మాత్రమే
(3) A మరియు B మాత్రమే
(4) A, B మరియు C మాత్రమే

113. Match the following :

| Women Writers | | Name of the Work | |
|---|---|---|---|
| A. | Roopkhanpet Rathnamma | I. | Ujvala Nari |
| B. | Yellapragada Seethakumari | II. | Swarna Kamalaalu |
| C. | Illendula Saraswathi | III. | Chiru Gajjelu |
| D. | Pakala Yashoda Reddy | IV. | Balabodha |

Choose the correct answer :

(1) A-III, B-II, C-I, D-IV
(2) A-IV, B-II, C-III, D-I
(3) A-IV, B-I, C-II, D-III
(4) A-I, B-II, C-IV, D-III

క్రింది వాటిని జతపర్చుము :

| మహిళా రచయితలు | | రచన పేరు | |
|---|---|---|---|
| A. | రూపఖాన్‌పేట్ రత్నమ్మ | I. | ఉజ్వల నారి |
| B. | ఎల్లాప్రగడ సీతాకుమారి | II. | స్వర్ణకమలాలు |
| C. | ఇల్లెందుల సరస్వతి | III. | చిరు గజ్జెలు |
| D. | పాకాల యశోదా రెడ్డి | IV. | బాలబోధ |

సరైన సమాధానం ఎంచుకొనుము :

(1) A-III, B-II, C-I, D-IV
(2) A-IV, B-II, C-III, D-I
(3) A-IV, B-I, C-II, D-III
(4) A-I, B-II, C-IV, D-III



www.sakshieducation.com
Scanned with OKEN Scanner

114. Trade Related Entrepreneurship Assistance and Development (TREAD) Scheme aims to promote :

(1) Persons with disabilities
(2) Women entrepreneurs
(3) Senior Citizens
(4) Dalit Entrepreneurs

వాణిజ్య సంబంధిత వ్యవస్థాపకత సహాయం మరియు అభివృద్ధి (Trade Related Entrepreneurship Assistance and Development) (TREAD) పథకం ఎవరిని ప్రోత్సాహిస్తుంది ?

(1) వికలాంగులు
(2) మహిళా ఎంటర్‌ప్రెన్యూర్స్
(3) సీనియర్ సిటిజన్స్
(4) దళిత ఎంటర్‌ప్రెన్యూర్స్

115. Which of the following statement(s) on Hereka Movement is/are correct ?

A. The Hereka movement is a religious reform movement derived from the ancestral practice.

B. The movement was led by Zeme people in the northeast region against the British Colonialism.

Choose the correct answer :

(1) Both A and B
(2) Neither A nor B
(3) A only
(4) B only

హెరెక ఉద్యమం గురించి కింది వ్యాఖ్యలలో ఏది/ఏవి సరైనవి ?

A. హెరెక ఉద్యమం పూర్వీకుల ఆచారాల నుండి ఉద్భవించిన మత సంస్కరణ ఉద్యమం.

B. బ్రిటిష్ వలసవాదానికి వ్యతిరేకంగా ఈశాన్య ప్రాంతంలోని జెమి ప్రజలు ఈ ఉద్యమానికి నాయకత్వం వహించారు.

సరైన సమాధానం ఎంచుకొనుము :

(1) A మరియు B రెండూ
(2) A మరియు B రెండూ కావు
(3) A మాత్రమే
(4) B మాత్రమే

116. To implement educational development projects for Minority Communities which of the following University/ Universities have been designated as nodal agency/agencies by the government of Telangana ?

A. Maulana Azad National Urdu University

B. Osmania University

C. Dr. B.R. Ambedkar Open University

Choose the correct answer :

(1) B only (2) C only (3) A, B and C (4) A only

మైనారిటీ కమ్యూనిటీ కోసం విద్యాభివృద్ధి ప్రాజెక్టులను అమలు చేయడానికి తెలంగాణ ప్రభుత్వం నోడల్ ఏజెన్సీ/లుగా నియమించబడిన విశ్వవిద్యాలయం (విశ్వవిద్యాలయాలు) :

A. మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ

B. ఉస్మానియా యూనివర్సిటీ

C. డా॥ బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ

సరైన సమాధానం ఎంచుకొనుము :

(1) B మాత్రమే (2) C మాత్రమే (3) A, B మరియు C (4) A మాత్రమే



www.sakshieducation.com
Scanned with OKEN Scanner

117. Which of the following statement(s) regarding 'Atal Mission for Urban Rejuvenation and Urban Transformation (AMRUT)' is/are correct ?

A. This mission aims to make cities water secure through circular economy of water.

B. Water body mapping is the responsibility of Pey Jal Survekshan under AMRUT.

Choose the correct answer :

(1) Both A and B (2) Neither A nor B

(3) A only (4) B only

'పట్టణ పునరుజ్జీవనం మరియు పట్టణ పరివర్తన కోసం అటల్ మిషన్ (AMRUT)' గురించి క్రింది వ్యాఖ్యలలో ఏది/ఏవి ఒప్పు ?

A. నీటి యొక్క సర్క్యులర్ ఎకానమి ద్వారా నగరాలను నీటి భద్రత నగరాలుగా మార్చడం ఈ మిషన్ లక్ష్యం.

B. 'అమృత్' (AMRUT) క్రింద జలాశయాల (వాటర్ బాడీస్) గుర్తింపు అనేది పే జల్ సర్వేక్షణ యొక్క బాధ్యత.

సరైన సమాధానం ఎంచుకొనుము :

(1) A మరియు B రెండూ (2) A మరియు B రెండూ కావు

(3) A మాత్రమే (4) B మాత్రమే

118. Which of the following refers to marriage in which a person may have more than one mate at the same time ?

A. Polygyny B. Polygamy

C. Polyandry D. Polytheism

Choose the correct answer :

(1) A, B and C only (2) A, B, C and D

(3) A and B only (4) A and C only

క్రింది వాటిలో ఏవి ఏకకాలంలో ఒకరికన్నా ఎక్కువ జీవిత భాగస్వాములు కల వివాహాన్ని సూచిస్తాయి ?

A. పోలీగైనీ (బహుభార్యత్వం) B. పోలీగమీ

C. పోలీయాండ్రి (బహుభర్తృత్వము) D. పోలిథీస్మ్

సరైన సమాధానం ఎంచుకొనుము :

(1) A, B మరియు C మాత్రమే (2) A, B, C మరియు D

(3) A మరియు B మాత్రమే (4) A మరియు C మాత్రమే

119. Which of the following statements on Gurupadaswamy Committee are correct ?

A. It was formed in 1979.

B. It examined the problem of human trafficking.

C. The child labour (Prohibition and Regulation) Act was enacted in 1986 on the recommendations of the committee.

Choose the correct answer :

(1) A and C only (2) A, B and C

(3) A and B only (4) B and C only

గురుపాదస్వామి కమిటీ గురించి క్రింద ఇచ్చిన వ్యాఖ్యలలో ఏవి ఒప్పు ?

A. దీనిని 1979 లో ఏర్పాటు చేసారు.

B. ఇది మానవ అక్రమ రవాణా సమస్యలను పరిశీలించింది.

C. ఈ కమిటీ సూచనల మేరకు బాల కార్మిక (నిషేధం మరియు నియంత్రణ) చట్టం, 1986 లో రూపొందించబడింది.

సరైన సమాధానం ఎంచుకొనుము :

(1) A మరియు C మాత్రమే (2) A, B మరియు C

(3) A మరియు B మాత్రమే (4) B మరియు C మాత్రమే



www.sakshieducation.com
Scanned with OKEN Scanner

120. Which of the following are related to the land settlement or land holding system in India ?

A. Mahalwari system B. Ryotwari system C. Zamindari system

Choose the correct answer :

(1) A and C only (2) A, B and C

(3) A and B only (4) B and C only

కింది వాటిలో భారతదేశంలోని భూ వ్యవస్థ లేదా భూస్వామ్య పద్ధతులకు సంబంధించినవి ఏవి ?

A. మహల్వారి పద్ధతి B. రైత్వారి పద్ధతి C. జమిందారి పద్ధతి

సరైన సమాధానం ఎంచుకొనుము :

(1) A మరియు C మాత్రమే (2) A, B మరియు C

(3) A మరియు B మాత్రమే (4) B మరియు C మాత్రమే

121. Self Employed Women's Association (SEWA) was started as trade union in Gujarat in the year :

(1) 1974 (2) 1975 (3) 1971 (4) 1972

స్వయం ఉపాధి మహిళా సంఘం (SEWA) ట్రేడ్ యూనియన్‌గా గుజరాత్‌లో ఏ సంవత్సరంలో ప్రారంభించబడింది ?

(1) 1974 (2) 1975 (3) 1971 (4) 1972

122. Which of the following statement(s) on the National Policy on Older Persons (NPOP) is/are correct ?

A. It was announced in the year 2000.

B. The policy envisages state support to ensure financial and food security, health care, shelter and other needs of older persons.

C. Government of India is implementing various schemes and programmes, through different Ministries and Departments for care and welfare of senior citizens.

Choose the correct answer :

(1) A, B and C (2) B and C only

(3) A only (4) A and B only

వృద్ధులపై జాతీయ విధానం గురించి ఇచ్చిన కింది వ్యాఖ్యలలో ఏది/ఏవి సరైనవి ?

A. ఇది 2000 సంవత్సరంలో ప్రకటించబడింది.

B. ఆర్థిక మరియు ఆహార భద్రత, ఆరోగ్య సంరక్షణ, ఆశ్రయం మరియు వృద్ధుల ఇతర అవసరాలను తీర్చడానికి రాజ్య (స్టేట్) మద్దతును ఈ విధానంలో పొందుపరిచారు.

C. భారత ప్రభుత్వం సీనియర్ సిటిజన్స్ సంరక్షణ మరియు సంక్షేమం కోసం వివిధ మంత్రిత్వ శాఖలు మరియు విభాగాల ద్వారా వివిధ పథకాలు మరియు కార్యక్రమాలను అమలు చేస్తోంది.

సరైన సమాధానం ఎంచుకొనుము :

(1) A, B మరియు C (2) B మరియు C మాత్రమే

(3) A మాత్రమే (4) A మరియు B మాత్రమే

123. In which religion the authority of the 'Panj Piaras' is supreme ?

(1) Sikh (2) Shinto (3) Jain (4) Ahom

ఏ మతంలో 'పంజ్ పియరస్' యొక్క అధికారం అత్యున్నతమైనది?

(1) సిక్కులు (2) షింటో (3) జైనులు (4) అహోమ్

124. Who among the following is associated with the Theory of Naturism ?

(1) Max Weber (2) Karl Marx (3) Max Muller (4) Talcott Parsons

క్రింది వారిలో ఎవరు ప్రకృతివాద సిద్ధాంతంతో సంబంధం కలిగి వున్నారు ?

(1) మాక్స్ వెబర్ (2) కార్ల్ మార్క్స్ (3) మాక్స్ ముల్లర్ (4) టాల్కాట్ పార్సన్స్



www.sakshieducation.com
Scanned with OKEN Scanner

125. Which of the following statements on Sanskritization in India are correct ?

A. It refers to a process, in which members of a low caste change their customs and rituals collectively.

B. As part of the process, the members of a low caste emulate the ways of life of a high caste collectively.

C. Through sanskritization, members of a low caste attempt to come out of the caste system collectively.

Choose the correct answer :

(1) A and C only (2) A, B and C

(3) A and B only (4) B and C only

భారతదేశంలో సంస్కృతీకరణపై కింది ప్రకటనలలో ఏవి సరైనవి ?

A. తక్కువ కులానికి చెందిన సభ్యులు తమ పద్ధతులు మరియు ఆచారాలను సమిష్టిగా మార్చుకునే ప్రక్రియను ఇది సూచిస్తుంది.

B. ఈ ప్రక్రియలో భాగంగా, తక్కువ కులానికి చెందిన సభ్యులు ఉన్నత కులం యొక్క జీవన విధానాలను సమిష్టిగా అనుకరిస్తారు.

C. సంస్కృతీకరణ ద్వారా, తక్కువ కులానికి చెందిన సభ్యులు కుల వ్యవస్థ నుండి సమిష్టిగా బయటకు రావడానికి ప్రయత్నిస్తారు.

సరైన సమాధానం ఎంచుకొనుము :

(1) A మరియు C మాత్రమే (2) A, B మరియు C

(3) A మరియు B మాత్రమే (4) B మరియు C మాత్రమే

126. Who founded Pattali Makkal Katchi (PMK), a political party for the major section of the Vanniyar caste in Tamil Nadu ?

(1) K. Kamaraj (2) S. Ramadoss (3) J. Jayalalitha (4) P. Chandra Sekaran

వన్నియార్ కులానికి చెందిన ప్రధాన వర్గానికి సంబంధించిన రాజకీయ పార్టీ, పట్టాలి మక్కల్ కచ్చిని ఎవరు స్థాపించారు ?

(1) కె. కామరాజ్ (2) ఎస్. రామదాస్ (3) జె. జయలలిత (4) పి. చంద్రశేఖరన్

127. Which of the following statements with reference to 'Beti Bachao Beti Padhao' Scheme are correct ?

A. It was launched on 22nd June 2015.

B. It aimed at addressing the issue of declining sex ratio in the country.

C. This scheme is promoting zero budget advertising.

D. It is a joint initiative of Ministry of Women and Child Development, Ministry of Health and Family Welfar and Ministry of Education.

Choose the correct answer :

(1) A, C and D only (2) A, B, C and D

(3) A and B only (4) B, C and D only

'బేటీ బచావో బేటీ పఢావో' పథకానికి సంబంధించి క్రింది వ్యాఖ్యలలో ఏవి ఒప్పు ?

A. ఇది 22 జూన్ 2015 నాడు ప్రారంభించబడింది.

B. దేశంలో క్షీణిస్తున్న లింగ నిష్పత్తి సమస్యను పరిష్కరించడం దీని లక్ష్యం.

C. ఈ పథకం జీరో బడ్జెట్ ప్రకటనలను ప్రోత్సహిస్తుంది.

D. ఇది మహిళా మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ మరియు వి మంత్రిత్వ శాఖల యొక్క సంయుక్త చొరవ.

సరైన సమాధానం ఎంచుకొనుము :

(1) A, C మరియు D మాత్రమే (2) A, B, C మరియు D

(3) A మరియు B మాత్రమే (4) B, C మరియు D మాత్రమే

www.sakshieducation.com



Scanned with OKEN Scanner

128. The 'Chaur Rebellion' took place in :

(1) Howrah (2) Bankura (3) Malda (4) Birbhum

'చౌర్ తిరుగుబాటు' జరిగిన ప్రదేశం :

(1) హౌరా (2) బంకుర (3) మాల్డా (4) బిర్భుమ్

129. What is the name of the weaning food introduced under Integrated Child Development Scheme (ICDS) to provide improved supplementary nutrition to children between 7 months to 3 years ?

(1) Poushtikamrutham (2) Poushtikaharam
(3) Balamrutham (4) Poshakamrutham

7 నెలల నుండి 3 సంవత్సరాల మధ్య పిల్లలకు మెరుగైన అనుబంధ పోషణను అందించడానికి సమగ్ర శిశు అభివృద్ధి పథకం (ICDS) క్రింద ప్రవేశపెట్టిన పాలు మాన్పించే క్రమంలో ఇచ్చే ఆహారం పేరు ఏమిటి ?

(1) పౌష్టికామృతం (2) పౌష్టికాహారం
(3) బాలామృతం (4) పోషకామృతం

130. Consider the following statements.

A. The Constitution of India not only grants equality to women but also empowers the state to adopt measures of positive discrimination in favour of women.

B. Article 14 confers on men and women equal rights and opportunities in the political, economic and social spheres.

Which of the above statement(s) is/are true ? Choose the correct answer.

(1) Both A and B (2) Neither A nor B (3) A only (4) B only

కింది వ్యాఖ్యలను పరిగణించండి.

A. భారత రాజ్యాంగం మహిళలకు సమాన హక్కులు కల్పించడమే కాకుండా, వారికి అనుకూలంగా సానుకూల వివక్ష చర్యలను అనుసరించడానికి రాజ్యానికి అధికారం ఇస్తుంది.

B. ఆర్టికల్ 14 రాజకీయ, ఆర్థిక మరియు సామాజిక రంగాలలో పురుషులు మరియు స్త్రీలకు సమాన హక్కులు మరియు అవకాశాలు అందిస్తుంది.

పై వ్యాఖ్యలలో ఏది/ఏవి ఒప్పు ? సరైన సమాధానం ఎంచుకొనుము.

(1) A మరియు B రెండూ (2) A మరియు B రెండూ కావు (3) A మాత్రమే (4) B మాత్రమే

131. Which of the following are the features of caste system in India ?

A. Status of an individual is determined by birth.

B. Caste system is secular.

C. It lacks unrestricted choice of occupation.

Choose the correct answer :

(1) A and C only (2) A, B and C
(3) A and B only (4) B and C only

కింది వాటిలో భారతదేశంలోని కుల వ్యవస్థ యొక్క లక్షణాలు ఏవి ?

A. ఒక వ్యక్తి యొక్క అంతస్థు పుట్టుకతో నిర్ణయించబడుతుంది.

B. కుల వ్యవస్థ లౌకికమైనది.

C. ఇది వృత్తి యొక్క అనియంత్రిత ఎంపికను కలిగి ఉండదు.

సరైన సమాధానం ఎంచుకొనుము :

(1) A మరియు C మాత్రమే (2) A, B మరియు C
(3) A మరియు B మాత్రమే (4) B మరియు C మాత్రమే



www.sakshieducation.com
Scanned with OKEN Scanner

132. 'Operation Muskaan' is an initiative of the Union Ministry of Home Affairs to :
(1) Rescue gulf migrant workers
(2) Rehabilitate sex workers
(3) Rescue/rehabilitate missing children
(4) Rehabilitate women who are victims of human trafficking

కేంద్ర హోం మంత్రిత్వ శాఖ యొక్క 'ఆపరేషన్ ముస్కాన్' లక్ష్యం :
(1) గల్ఫ్ వలస కార్మికులను కాపాడడం
(2) సెక్స్ వర్కర్లకు పునరావాసం
(3) తప్పిపోయిన పిల్లలను కాపాడటం/పునరావాసం కల్పించడం
(4) మానవ అక్రమ రవాణాకు గురైన మహిళలకు పునరావాసం

133. Which of the following characteristics of Joint Family in India are correct ?
A. Large size
B. Joint Property
C. Common Residence
D. Common Religion

Choose the correct answer :
(1) B, C and D only
(2) A, B, C and D
(3) A, C and D only
(4) A, B and C only

భారతదేశంలోని ఉమ్మడి కుటుంబం యొక్క ఈ క్రింది లక్షణాలలో ఏవి సరైనవి ?
A. పెద్ద పరిమాణం
B. ఉమ్మడి ఆస్తి
C. ఉమ్మడి నివాసం
D. ఉమ్మడి మతం

సరైన సమాధానం ఎంచుకొనుము :
(1) B, C మరియు D మాత్రమే
(2) A, B, C మరియు D
(3) A, C మరియు D మాత్రమే
(4) A, B మరియు C మాత్రమే

134. The centuries-old practice where young girls, belonging to the marginalized communities in the village are married off to the local village diety as part of a religious belief is called as :
(1) Jogini (2) Mohini (3) Yakshini (4) Bhogini

గ్రామంలోని అట్టడుగు వర్గాలకు చెందిన యువతులను మత విశ్వాసంలో భాగంగా స్థానిక గ్రామదేవతకు వివాహం చేసే శతాబ్దాల నాటి ఆచారాన్ని ఏమని పిలుస్తారు ?
(1) జోగిని (2) మోహిని (3) యక్షిని (4) భోగిని

135. Match the following :

| | Name of the Committee | | Issue |
|---|---|---|---|
| A. | L.M. Singhvi Committee | I. | Unemployment |
| B. | Bhanu Pratap Singh Committee | II. | Revitalization of Panchayati Raj Institutions |
| C. | Bhagwati Committee | III. | Western Ghats |
| D. | Kasturirangan Committee | IV. | Agriculture |

Choose the correct answer :
(1) A-III, B-IV, C-I, D-II
(2) A-IV, B-I, C-II, D-III
(3) A-I, B-II, C-IV, D-III
(4) A-II, B-IV, C-I, D-III

క్రింది వాటిని జతపర్చుము :

| | కమిటీ | | సమస్య |
|---|---|---|---|
| A. | L.M. సింఘ్వి కమిటీ | I. | నిరుద్యోగం |
| B. | భాను ప్రతాప్ సింఘ్ కమిటీ | II. | పంచాయతీ రాజ్ వ్యవస్థల పునరుజ్జీవనం |
| C. | భగవతి కమిటీ | III. | పశ్చిమ కనుమలు |
| D. | కస్తూరిరంగన్ కమిటీ | IV. | వ్యవసాయం |

సరైన సమాధానం ఎంచుకొనుము :
(1) A-III, B-IV, C-I, D-II
(2) A-IV, B-I, C-II, D-III
(3) A-I, B-II, C-IV, D-III
(4) A-II, B-IV, C-I, D-III



www.sakshieducation.com
Scanned with OKEN Scanner

136. Match the following movements with the places associated :

| Movements | | Place | |
|---|---|---|---|
| A. | The Birsa Munda Movement | I. | Gujarat |
| B. | The Adivasi Ekta Parishad | II. | Uttarakhand |
| C. | The Chipko Movement | III. | Andhra Pradesh |
| D. | The Rampa Rebellion | IV. | Chota Nagpur |
| | | V. | Nagaland |

Choose the correct answer :

(1) A-II, B-III, C-I, D-V
(2) A-IV, B-I, C-II, D-III
(3) A-IV, B-II, C-III, D-V
(4) A-II, B-I, C-IV, D-III

కింది ఉద్యమాలను వాటికి సంబంధించిన ప్రదేశాలతో జతపరచండి.

| ఉద్యమం | | ప్రదేశం | |
|---|---|---|---|
| A. | బిర్సా ముండా ఉద్యమం | I. | గుజరాత్ |
| B. | ఆదివాసీ ఏక్తా పరిషత్ | II. | ఉత్తరాఖండ్ |
| C. | చిప్కో ఉద్యమం | III. | ఆంధ్రప్రదేశ్ |
| D. | రంపా తిరుగుబాటు | IV. | ఛోటా నాగ్‌పూర్ |
| | | V. | నాగాలాండ్ |

సరైన సమాధానం ఎంచుకొనుము :

(1) A-II, B-III, C-I, D-V
(2) A-IV, B-I, C-II, D-III
(3) A-IV, B-II, C-III, D-V
(4) A-II, B-I, C-IV, D-III

137. Which of the following statement(s) related to Satyashodhak Samaj is/are correct ?

A. It was founded in 1853 by Jyotiba Phule.
B. It followed the principle of faith in one God (Creator).

Choose the correct answer :

(1) Both A and B
(2) Neither A nor B
(3) A only
(4) B only

సత్యశోధక సమాజం గురించి క్రింద ఇచ్చిన వ్యాఖ్యలలో ఏది/ఏవి ఒప్పు ?

A. దీనిని జ్యోతిబా పూలె 1853 లో స్థాపించారు.
B. ఇది ఒకే దేవుడు (Creator) అనే సూత్రాన్ని అనుసరించింది.

సరైన సమాధానం ఎంచుకొనుము :

(1) A మరియు B రెండూ
(2) A మరియు B రెండూ కావు
(3) A మాత్రమే
(4) B మాత్రమే

138. The District Fluoride Monitoring Centre (DFMC) was set up in 2013 by the Nalgonda District administration to mitigate the problem of Fluorosis. Which International Organisation has been helping the DFMC from its inception ?

(1) UNESCO
(2) ILO
(3) UNICEF
(4) W.H.O.

ఫ్లోరోసిస్ సమస్యను తగ్గించడానికి 2013 లో నల్గొండ జిల్లా యంత్రాంగం జిల్లా ఫ్లోరైడ్ పర్యవేక్షణ కేంద్రాన్ని (DFMC) ఏర్పాటు చేసింది. ఈ DFMC యొక్క ప్రారంభం నుండి ఏ అంతర్జాతీయ సంస్థ సహాయం చేస్తుంది ?

(1) యునెస్కో (UNESCO)
(2) ILO
(3) యూనిసెఫ్ (UNICEF)
(4) W.H.O.



www.sakshieducation.com
Scanned with OKEN Scanner

139. Who among the following social scientists was appointed as advisor for Mandal Commission ?

(1) D.N. Dhanagare (2) R.K. Mukherjee (3) M.N. Srinivas (4) G.S. Ghurey

కింది సామాజిక శాస్త్రవేత్తలలో ఎవరు మండల్ కమిషన్‌కు సలహాదారుగా నియమించబడ్డారు ?

(1) D.N. ధనాగరె (2) R.K. ముఖర్జీ (3) M.N. శ్రీనివాస్ (4) G.S. గుర్యె

140. Which of the following statements on communalism are correct ?

A. It is a Political doctrine

B. It makes use of religio-cultural difference

C. It strives to achieve political ends

D. The larger goal of it is to encourage communal harmony

Choose the correct answer :

(1) B, C and D only (2) A, B, C and D

(3) A, B and C only (4) A, C and D only

మతతత్వ వాదం గురించి ఇచ్చిన క్రింది వ్యాఖ్యలలో ఏవి ఒప్పు ?

A. ఇది ఒక రాజకీయ సిద్ధాంతం

B. ఇది ధార్మిక-సాంప్రదాయ వ్యత్యాసాలను ఉపయోగిస్తుంది

C. ఇది రాజకీయ లక్ష్యాలు సాధించడానికి ప్రయత్నిస్తుంది

D. మత సామరస్యాన్ని ప్రోత్సహించడం దీని యొక్క పెద్ద సామాజిక లక్ష్యం

సరైన సమాధానం ఎంచుకొనుము :

(1) B, C మరియు D మాత్రమే (2) A, B, C మరియు D

(3) A, B మరియు C మాత్రమే (4) A, C మరియు D మాత్రమే

141. Under the Protection of Children from Sexual Offences Act 2012, 'child' means any person below the age of :

(1) 16 years (2) 18 years

(3) 14 years (4) 15 years

లైంగిక నేరాల నుండి పిల్లల రక్షణ చట్టం 2012 ప్రకారం ఎంత వయస్సులోపు వారిని 'పిల్లలు'గా పరిగణిస్తారు ?

(1) 16 సంవత్సరాలు (2) 18 సంవత్సరాలు

(3) 14 సంవత్సరాలు (4) 15 సంవత్సరాలు



www.sakshieducation.com
Scanned with OKEN Scanner

142. Which of the following statement(s) is/are correct ?

A. Jawaharlal Nehru played a key role in setting up Indian Civil Liberties Union (ICLU) before independence.

B. It was set-up in 1946.

Choose the correct answer :

(1) Both A and B
(2) Neither A nor B
(3) A only
(4) B only

క్రింది వ్యాఖ్యలలో ఏది/ఏవి ఒప్పు ?

A. స్వాతంత్ర్యానికి పూర్వం ఇండియన్ సివిల్ లిబర్టీస్ యూనియన్ ఏర్పాటులో జవహర్‌లాల్ నెహ్రూ కీలక పాత్ర పోషించాడు.

B. దీనిని 1946 లో స్థాపించారు.

సరైన సమాధానం ఎంచుకొనుము :

(1) A మరియు B రెండూ
(2) A మరియు B రెండూ కావు
(3) A మాత్రమే
(4) B మాత్రమే

143. Arrange the following movements in the chronological order :

A. The Indigo Movement
B. The Bodo Movement
C. The Tebhaga Movement
D. The Moplah Rebellion

Choose the correct answer :

(1) B, D, C, A
(2) B, D, A, C
(3) D, C, A, B
(4) A, D, C, B

కింది ఉద్యమాలను కాలక్రమానుసారంగా అమర్చండి.

A. ఇండిగో ఉద్యమం
B. బోడో ఉద్యమం
C. తెభాగా ఉద్యమం
D. మోప్లా తిరుగుబాటు

సరైన సమాధానం ఎంచుకొనుము :

(1) B, D, C, A
(2) B, D, A, C
(3) D, C, A, B
(4) A, D, C, B

144. Which of the following statement(s) about gender stereotypes is/are correct ?

A. They are one-sided and exaggerated images of men and women which are deployed repeatedly in everyday life.

B. Stereotyping on men and women becomes part of the process by which children are socialized.

Choose the correct answer :

(1) Both A and B
(2) Neither A nor B
(3) A only
(4) B only

క్రింది వ్యాఖ్యలలో ఏది/ఏవి జెండర్ మూస పద్ధతుల (gender stereotypes) గురించి ఒప్పు ?

A. అవి దైనందిన జీవితంలో పదే పదే ప్రదర్శించబడే పురుషులు మరియు స్త్రీల యొక్క ఏకపక్ష మరియు అతిశయోక్తి చిత్రాలు.

B. పురుషులు మరియు స్త్రీలపై మూస పద్ధతిని (stereotyping) రూపొందించడం అనేది పిల్లల యొక్క సాంఘీకరణ ప్రక్రియలో భాగం అవుతుంది.

సరైన సమాధానం ఎంచుకొనుము :

(1) A మరియు B రెండూ
(2) A మరియు B రెండూ కావు
(3) A మాత్రమే
(4) B మాత్రమే



www.sakshieducation.com
2855287792
Scanned with OKEN Scanner

145. Which of the following statements are correct regarding the National Commission for Protection of Child Rights (NCPCR) ?

A. It is a statutory body under the Commission for the Protection of Child Rights (CPCR) Act, 2005.

B. It is mandated to protect the rights of children in the 0 to 16 years age group.

C. It ensures that all Laws and Policies are in consonance with the child rights perspective as enshrined in the Constitution of India.

D. It was set-up in March 2007.

Choose the correct answer :

(1) A, C and D only (2) A, B, C and D

(3) A, B and C only (4) B, C and D only

జాతీయ బాలల హక్కుల పరిరక్షణ గురించి ఈ క్రింది వ్యాఖ్యలలో ఏవి ఒప్పు ?

A. ఇది బాలల హక్కుల పరిరక్షణ చట్టం (CPCR) 2005 కింద చట్టబద్ధమైన సంస్థ.

B. 0 నుండి 16 సంవత్సరాల వయస్సుగల పిల్లల హక్కులను పరిరక్షించడం దీని ముఖ్య బాధ్యత.

C. అన్ని చట్టాలు మరియు విధానాలు భారత రాజ్యాంగంలో పొందుపరచిన బాలల హక్కుల దృక్పథానికి అనుగుణంగా ఉన్నాయని నిర్ధారిస్తుంది.

D. ఇది మార్చి 2007 లో ఏర్పాటు చేయబడింది.

సరైన సమాధానం ఎంచుకొనుము :

(1) A, C మరియు D మాత్రమే (2) A, B, C మరియు D

(3) A, B మరియు C మాత్రమే (4) B, C మరియు D మాత్రమే

146. Which of the following statement(s) on National Human Rights Commission is/are correct ?

A. The Chairperson of the commission has a fixed tenure of five years or until she/he attains the age of 65 years.

B. Human Rights Day is celebrated on December 10 every year.

Choose the correct answer :

(1) Both A and B (2) Neither A nor B

(3) A only (4) B only

జాతీయ మానవ హక్కుల కమిషన్ గురించి క్రింది వ్యాఖ్యలలో ఏది/ఏవి ఒప్పు ?

A. కమిషన్ ఛైర్‌పర్సన్ స్థిర పదవీ కాలం ఐదు సంవత్సరాలు లేదా అతడికి/ఆమెకు 65 సంవత్సరాలు వచ్చేవరకు.

B. ప్రతి సంవత్సరం డిసెంబర్ 10 నాడు మానవ హక్కుల రోజుగా జరుపుకుంటారు.

సరైన సమాధానం ఎంచుకొనుము :

(1) A మరియు B రెండూ (2) A మరియు B రెండూ కావు

(3) A మాత్రమే (4) B మాత్రమే

147. Which of the following regulates interpersonal relationships between relatives ?

(1) Caste system (2) Varna system (3) Jajamani system (4) Kinship system

బంధువుల మధ్య సంబంధాలను క్రింది వాటిలో ఏది నియంత్రిస్తుంది ?

(1) కుల వ్యవస్థ (2) వర్ణ వ్యవస్థ (3) జజమాని వ్యవస్థ (4) బంధుత్వ వ్యవస్థ

www.sakshieducation.com
28528792



Scanned with OKEN Scanner

148. Bhimanna Jatara is mostly celebrated by :

(1) Yadavas (2) Kolam (3) Chenchus (4) Yanadis

భీమన్న జాతరను ఎవరు ఎక్కువగా జరుపుకుంటారు ?

(1) యాదవులు (2) కోలం (3) చెంచులు (4) యానాది

149. Match the following :

| | | | |
|---|---|---|---|
| A. | Affine | I. | The social relationship between individual and groups resulting from marriage |
| B. | Affinity | II. | Related through male links only |
| C. | Agnate | III. | Related through common ancestor, either through male or female |
| D. | Cognate | IV. | Related by marriage |

Choose the correct answer :

(1) A-IV, B-I, C-II, D-III (2) A-II, B-III, C-IV, D-I

(3) A-I, B-II, C-III, D-IV (4) A-III, B-IV, C-II, D-I

క్రిందివాటిని జతపర్చుము :

| | | | |
|---|---|---|---|
| A. | అఫిన్ | I. | వివాహం ద్వారా వ్యక్తులు మరియు సమూహాల మధ్య ఏర్పడే బంధుత్వం |
| B. | అఫినిటి (అనుబంధం) | II. | పురుషుల ద్వారా మాత్రమే ఏర్పడే బంధుత్వం (male links only) |
| C. | అగ్నేట్ | III. | పూర్వీకుల (తండ్రి లేదా తల్లి తరపు) ద్వారా ఏర్పడే బంధుత్వం |
| D. | కాగ్నేట్ | IV. | వివాహం ద్వారా ఏర్పడే బంధుత్వం |

సరైన సమాధానం ఎంచుకొనుము :

(1) A-IV, B-I, C-II, D-III (2) A-II, B-III, C-IV, D-I

(3) A-I, B-II, C-III, D-IV (4) A-III, B-IV, C-II, D-I

150. The Bharatiya Kranti Dal was founded by :

(1) Charan Singh (2) V.P. Singh

(3) Ram Manohar Lohia (4) Devilal

భారతీయ క్రాంతి దళ్ వ్యవస్థాపకులు ఎవరు ?

(1) చరణ్‌సింగ్ (2) వి.పి. సింగ్

(3) రామ్ మనోహర్ లోహియా (4) దేవిలాల్

-oOo-



www.sakshieducation.com
28528792
Scanned with OKEN Scanner